అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 278 | 19-11-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## 21న జాతీయ రహదారుల
# దిగ్బంధం

- పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి
- పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి
- ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కెటిఆర్

2 లో..

అన్నదాతలకు మద్దతుగా ఈ నెల 21న జాతీయ రహదారుల దిగ్బంధం నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు.



## కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో
# మేమూ భాగస్వామ్యం



- 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో 10శాతం ఉంటాం
- ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు
- వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం
- పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి

2 లో..





## మావోయిస్టులకు
# మరో ఎదురు దెబ్బ

2

- ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత హిడ్మా హతం
- ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోల హతం

## పత్తికి మద్దతు ధర
# ఇచ్చి కొనాలి

- ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి
- లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా
- వరంగల్ ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు

పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు.

6



2



# తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

- అందుకే బిఆర్ఎస్ మూడోసారి మట్టి కరిచింది
- తెలంగాణలో ప్రతిపక్షం అన్నింటా ఫెయిల్
- ఇప్పడా బాధ్యతను జాగృతి పోషిస్తుంది
- ఖమ్మంలో మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు

# హైదరాబాద్‌లో మరోమారు ఐటి దాడులు

**పాస్తాహౌజ్, షాగ్ హౌజ్, మెహిఫిల్ హోటల్ లో అక్రమాలు**

**ప్రముఖ హోటల్ యజమానుల ఇళ్లల్లో సోదాలు**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

నగరంలో మరోసారి ఐటీ దాడులు కలకలం రేపింది. ప్రముఖ హోటళ్ల చైర్మన్‌లు, డైరెక్టర్ ఇళ్లలో సోదాలు చేపట్టారు. హైద్రాబాద్ కేంద్రంగా నడుస్తున్న హోటల్స్ బిజినెస్‌పై ఐటీ సోదాలు నిర్వహించారు. మొత్తం 30 చోట్ల ఏకకాలంలో ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగ్ హౌస్, మేహిఫెల్ హోటల్లో యజమానుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగౌస్ , మేహిఫెల్ హోటల్స్ ప్రతి ఏటా వందల కోట్లు వ్యాపారం చేస్తున్నాయి. ఈ హోటల్స్ ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు కొనసాగాయి. రాజేంద్రనగర్‌లోని పిస్తా హౌస్ ఓనర్ మహమ్మద్ మజీద్, మహమ్మద్ ముస్తాన్ ఇళ్లల్లో ఐటీ అధికారులు సోదాలు చేసారు. ఈ క్రమంలో రికార్డుల్లో చూపిన ఆదాయం, నిజమైన ఆదాయం మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హవాలా, నకిలీ లావాదేవులు, అనుమానాస్పద ట్రాన్సాక్షన్ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్యాక్స్ చెల్లింపులో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. పిస్తా హౌస్ ఓనర్ మజీద్ నివాసంలో ఆరు బృందాలు సోదాలు జరుపుతున్నాయి. పిస్తా హౌస్‌లో పనిచేసే వర్కర్ల ఇళ్లల్లోనూ, వర్కర్లకు కల్పించిన వసతి నివాసాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి. వారికి సంబంధించిన ఫోన్లు, కంప్యూటర్లను ఐటీ అధికారులు చెక్ చేశారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధంతో ఎపిలోకి మావోలు

**ముందస్తు సమాచారంతోనే కూంబింగ్**

**అదే క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా హతం**

**అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి**

**పాడేరు, అక్షరకలం ప్రతినిధి**

ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధం, దాడులు పెరగడంతోనే మావోలు ఎపి వైపు వచ్చారని, అలా ఇక్కడ ఎన్‌కౌంటర్‌కు గురయ్యారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై పోలీసులు ఉక్కుపాదం మోపటం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి వారు చేరుకున్నారన్నారు. మావోయిస్టుల ఉద్యమాలకు ప్రజాదరణ లేదని పేర్కొన్నారు. జనజీవనస్రవంతిలోకి రావాలంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన పిలుపు నిచ్చారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఇప్పటికే మృతి చెందిన మావోయిస్టుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్ వివరాలను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.. వివరించారు.

# పేరుమార్చి బనకచర్ల నిర్మాణం

**ఎపి తీరుపై పాటిల్ మందు అభ్యంతరం**

**ఢిల్లీలో తెలంగాణ మంత్రి ఉత్తమ్ వెల్లడి**

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి పాటిల్‌తో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆ ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు భూ సేకరణ కోసం కర్ణాటక జీవో జారీ చేసింది. 519 మీటర్లకంటే ఎక్కువ ఎత్తు పెంచవద్దని సుప్రీంకోర్టు స్టే ఉంది. స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచేందుకు చర్యలు చేపట్టింది. కర్ణాటక ప్రభుత్వం తెచ్చిన జీవోను కేంద్రజల్‌శక్తి మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణలోని పలు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిధులివ్వాలని కోరామని అన్నారు. మా ప్రభుత్వంలో కేఆర్ఎంబీ టెలీమెట్రీ స్టేషన్ పనుల్లో పురోగతి వచ్చింది. కేఆర్ఎంబీ టెలీమెట్రీ స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాని అడిగాం.. మరో 20 టెలీమెట్రీ స్టేషన్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఫేజ్-2లో 9, ఫేజ్-3లో 11 నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.



6



# అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు

కేంద్రమంత్రి బండి సంజయ్ హితవు

# తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

## అందుకే బీఆర్ఎస్ మూడోసారి మట్టి కరిచింది

## తెలంగాణలో ప్రతిపక్షం అన్నింటా ఫెయిల్

## ఇప్పుడా బాధ్యతను జాగృతి పోషిస్తుంది

## ఖమ్మంలో మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు

**ఖమ్మం అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడ ంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైందన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేకపోతోందని వ్యాఖ్యలు చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకాశం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్స్ఫర్ చేయించుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్యకర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి విప్లవాత్మక మైన మార్పులు రావాలని.. అన్ని వర్గాలకు అధికారం అందాలని ఆకాంక్షించారు. బీసీలకు భిక్షం వేయొద్దని.. బిక్షం వేస్తే తీసుకోవడానికి వాళ్ళు బిచ్చగాళ్ళు కాదన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీసీల ద్రోహిగా మిగిలిపోతారని.. నూటికి నూరు శాతం బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జమలాపురం టెంపుల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జమలాపురం ఆలయంపై దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. పాతర్లపాడులో సామినేని రామారావు దారుణ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రామారావు హత్యపై డీజీపీని కలువనున్నట్లు కవిత తెలిపారు. హత్యా రాజకీయాలు సరికాదన్నారు. రేపు (బుధవారం) హైదరాబాద్‌లో సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి భవన్‌ను ముట్టడించబోతున్నామని ప్రకటించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి, కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టు స్థిరీకరించి రైతాంగానికి సాగు నీరు అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి వచ్చే వరకు వారి తరపున పోరాడుతామని స్పష్టం చేవారు. తెలంగాణలో పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని.. సీసీఐతో మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత హిడ్మా హతం

## ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోల హతం

**మారేడుమిల్లి, అక్షరకలం ప్రతినిధి**

మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేకమంది లొంగిపోగా, పలువురు అగ్రేతలు పోలీస్ తూటాలకు బలయ్యారు. తాజాగా మరో అగ్రనేత హిడ్మా సైతం నేలకొరిగాడు. వచ్చే మార్చి లోగా నక్సల్స్‌ను అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనకు అనుగుణంగా ఆపరేషన్ కగార్‌తో బలగాలు దూసుకు పోతున్నాయి. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు–మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నారు. హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉన్నాయి. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మడ్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు–భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత మడ్వి హిడ్మా మృతి చెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య, అనుచరులతో కలిపి మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పర్వతి గ్రామానికి చెందిన స్థానిక మూరియా తెగకు చెందిన వ్యక్తి . 1981వ సంవత్సరంలో జన్మించిన హిడ్మా 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 2000 ప్రారంభంలో మావోయిస్ట్ ఉద్యమంలో చేరి, క్రమంగా అగ్రస్థానానికి ఎదిగాడు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్ట్), పీఎల్‌జీఏ బెటాలియన్ 1 కమాండర్‌గా దండకారణ్య ప్రాంతంలో (ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, దంతేవాడ ప్రాంతాలు) పనిచేస్తున్నాడు. 2010లో జరిగిన దంతేవాడ దాడి (76 సీఆర్పీఎఫ్ సిబ్బంది హతం), 2013 జీరామ్ ఘాటి నరమేధం వంటి పలు పెద్ద దాడుల్లో ప్రధాన సూత్రధారి హిడ్మా అని ఆరోపణలు ఉన్నాయి. ఏడాది హిడ్మా సీపీఐ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా పదోన్నతి పొందినట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. హిడ్మాను పట్టుకోవడం కోసం పోలీసులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ప్రకటించారు. అడవుల భౌగోళిక పరిజ్ఞానం, గెరిల్లా యుద్ధ వ్యూహాలు, స్థానిక నెట్‌వర్క్‌లను ఉపయోగించడంలో హిడ్మా సిద్ధహస్తుడు. దీంతో అతడిని భద్రతా దళాలు చాలా కాలం పట్టుకోలేకపోయాయి 2004 నుంచి ఇప్పటివరకు అతను 20కి పైగా ప్రధాన దాడుల్లో పాల్గొన్నట్లు భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. వేలాది మంది సిబ్బందితో పెద్ద ఎత్తున చేపట్టిన ఆపరేషన్లు కూడా హిడ్మాను పట్టుకోలేకపోయాయి. ఎట్టకేలకు మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో హిడ్మా, అతడి అనుచరులు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు చిక్కింది. భద్రతా బలగాలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో హిడ్మాతో సహా ఆరుగురు మరణించినట్టు పోలీసులు తెలిపారు.

# 21న జాతీయ రహదారుల దిగ్బంధం

## పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి

## పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి

## ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కెటిఆర్

**ఆదిలాబాద్, అక్షరకలం ప్రతినిధి**







అన్నదాతలకు మద్దతుగా ఈ నెల 21న జాతీయ రహదారుల దిగ్బంధం నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి, సోయా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కేటీఆర్‌కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతన్నలకు ఇచ్చిన హామీలన్నింటిని పక్కన పెట్టిందని, కనీసం పండిన పంటలను అమ్ముకోవడంలో కూడా సహకారం అందించడం లేదని తెలిపారు. రైతన్నల సమస్యల పరిష్కారానికి పోరాటాలు మాత్రమే మార్గం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని రకాల పోరాటాలను చేసేందుకు మా పార్టీ సంసిద్ధంగా ఉన్నది. పార్టీ రైతన్నలకు అండగా ఉంటుంది. మొన్న ఆత్మహత్య చేసుకున్న హడావు దీపక్ కుటుంబానికి పార్టీ తరఫున కొంత ఆర్థిక సహాయం చేస్తాం. వెంటనే ప్రభుత్వం పంటల కొనుగోలు కోసం ఫింగర్పిం÷–రట్ల నిబంధన, కేవలం 12 శాతం తేమ ఉండాలన్న నిబంధన, ఎకరానికి ఏడు క్వింటాల మాత్రమే కొంటామన్న నిబంధన ఇవన్నీటిని వెంటనే ఎత్తివేయాలి. కిసాన్ కపాస్ యాప్ సంబంధం లేకుండా పంట కొనుగోలు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు అని అంటే ఎందుకు ఈ రోజు అదిలాబాద్ మార్కెట్ యార్డ్‌ని బంద్ పెట్టారు. మార్కెట్ యార్డులో రైతన్నలను కలుస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు కల్పించింది. చరిత్రలో ఎప్పుడు లేనంత దారుణంగా పత్తి కొనుగోలు సోయా రైతుల పరిస్థితి మారింది. కిసాన్ కపాస్ మొబైల్ అప్లికేషన్ అని తీసుకువచ్చి దాని ద్వారానే పంటలు కొంటాం అంటున్నారు. మరి కనీసం ఫోన్లు లేని రైతన్నల పరిస్థితి ఏమిటి? ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ అన్నిచోట్ల ఉండదు. మరి ఇలాంటి సందర్భంలో రైతన్నల పరిస్థితి ఏమిటో చెప్పాలి అని కేటీఆర్ అడిగారు. రాష్ట్రంలో భారీగా అకాల వర్షాలు పడినందు వలన పత్తి తేమశాతం ఎక్కువగా ఉన్నది. చలి కూడా గతంలో కంటే ఎక్కువగా ఉన్నది అందుకే పత్తిలో తేమశాతం ఉన్నది. గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి 20 నుంచి 22 శాతం తేమ ఉన్న పంటను కూడా కొనిపించాము. కానీ ఇప్పుడు కేవలం 12 శాతం తేమ ఉంటే కూడా కొనుగోలు చేయము అని చేతులు ఎత్తేసింది. రైతులు పంటలు అమ్ముకోలేక ఆత్మహత్యలు చేసుకుంటే కూడా పట్టించుకునే వారు లేరు కనీసం అడిగే వారు కూడా లేరు. కనీసం ఇప్పటిదాకా లక్ష క్వింటాళ్ల పంట కూడా కొనలేదు. ప్రైవేట్ వాళ్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల పంటను దోచుకుంటున్నది అని అనిపిస్తున్నది. లేకుంటే రైతన్నలకు ఎన్ని సమస్యలు వచ్చిన స్పందించకుండా ఉండదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కనీస మద్దతు ధర రూ. 8,100 రైతుకు దక్కాల్సింది కానీ ఐదారు వేలు కూడా దక్కడం లేదు. సోయాబీన్ అమ్మకానికి సంబంధించి ఫింగర్ ప్రింట్ కావాలని చెప్పి ఒక నిబంధన పెట్టి అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారు. సొంత తల్లిదండ్రుల పేరు మీద ఉన్న పంటలు బిడ్డలు అమ్మాలంటే కూడా కొనుగోలు చేయడం లేదు. పత్తి పంట ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొంటామనే ఒక అర్థరహితమైన నిబంధన పెట్టారు. ఆదిలాబాద్‌లో ఉన్న భూసార పరిస్థితుల వలన పది పదిహేను క్వింటాళ్ల వరకు ఎకరానికి పండుతుంది మరి మిగిలిన పంటను ఎక్కడ అమ్ముకోవాలి. ఈరోజు మేము రైతన్నలను కలవడానికి వెళ్తున్నామని తెలుసుకున్న ప్రభుత్వం నాటకాలు మొదలుపెట్టారు అని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంతో వీడియో కాన్ఫరెన్స్ అంటూ నాటకాలు మొదలుపెట్టారు. కానీ నిన్న జరిగిన క్యాబినెట్లో 50 శాతానికి పైగా తెలంగాణ జిల్లాలో పండుతున్న పత్తి పంట పైన కనీసం మాట్లాడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు సరఫరా నుంచి మొదలుకొని యూరియా సప్లై దాకా చివరికి పంట అమ్మకానికి సంబంధించి కూడా తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. రాష్ట్రంలో రైతన్నల పంటలు కొనుగోలు చేసే పరిస్థితులు కూడా లేవు. దేశంలోనే అత్యుత్తమ పంటను పండించే రాష్ట్రం తెలంగాణ కానీ ఇక్కడి తెలంగాణ ప్రభుత్వం మాత్రం పట్టి రైతన్నలను పట్టించుకోవడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. దేశంలో అద్భుతమైన నాణ్యత కలిగిన పత్తి పంట పండుతుంటే కేంద్రంలోని బిజెపి మాత్రం విదేశాల నుంచి పత్తిని దిగుమతి చేయించుకుంటుంది. పైగా ఇప్పటిదాకా ఉన్న దిగుమతి సుంకాలన్నింటిని ఎత్తివేసింది. కేవలం ఇతర దేశాల్లోని సరఫరాదారులతో చేసుకున్న ఒప్పందాల కోసమే తేమ శాతం, మొబైల్ అప్లికేషన్ ,ఎకరాకు 7 క్వింటాళ్ల వంటి అర్ధరహితమైన నిబంధనలు పెట్టి విదేశీ సరఫరాదారులతో చేతులు కలిపేందుకే దేశంలోని రైతన్నల నుంచి బిజెపి దేశంలోని రైతన్నల నుంచి పత్తి పంట కొనుగోలు చేయడం లేదు. కేంద్రం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురాకుండా కేవలం ఎన్నికలు, రాజకీయాలపైన మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం వలన ఇన్ని సమస్యలు వచ్చాయి. ఇప్పటిదాకా పత్తి కొనుగోలు చేయాలని కనీసం కేంద్రం పైన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురాలేదు అని కేటీఆర్ నిలదీశారు. అధిక వర్షాల వలన నష్టపోయిన రైతన్నలందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం చెల్లించాలి. నష్టపోయిన ప్రతి రైతన్నకు ఎకరానికి 20000 చొప్పున కనీస నష్టపరిహారం చెల్లించాలని పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. స్థానిక బిజెపి, కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చి రైతన్నలకు న్యాయం చేయాలి. వెంటనే ఇక్కడి కేంద్ర మంత్రులు, తెలంగాణ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేలా స్థానిక రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుపోవాలి. లేకుంటే వారి పైన రైతన్నల పోరాటం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

# కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం

## 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో 10శాతం ఉంటాం

## ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు

## వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం


## పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్దం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్–2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది.



కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ధి గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు వెళ్లాలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ పాల్గొన్నారు.



# రెవెన్యూ సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించండి

## పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్లపై అవగాహన

## పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ




**విజయవాడ,**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని.. ముఖ్యంగా రెవెన్యూ శాఖ అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం జేసీ ఇలక్కియ మాట్లాడుతూ.... పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ సేవలు పారదర్శకంగా అందించాలని, అవగాహన కల్పించాలని చెప్పారు. ఎ÷-లోచార్టు ప్రకారం దరఖాస్తుల ప్రక్రియ గ్రామ సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్ల నుంచి ప్రారంభమయ్యేలా డివిజన్, మండల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా, పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, అదే సమయంలో అర్జీదారుడికి సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. ÷రిళిమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పీజీఆర్ఎస్కు మొత్తం 160 అర్జీలు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు 50 అర్జీలు వచ్చాయి. పోలీస్ శాఖకు 23, విభిన్న ప్రతిభావంతుల శాఖకు 13, పంచాయతీరాజ్కు 12, పురపాలక శాఖకు 11 అర్జీలు రాగా విద్య, డీఆర్డీఏ విభాగాలకు తొమ్మిది చొప్పున అర్జీలు వచ్చాయి. ఆరోగ్య శాఖకు 6, సర్వేకు 4, విద్యుత్ శాఖకు 4, కళాశాల విద్యకు 3, గృహ నిర్మాణం 2, ఏపీఎస్డబ్ల్యూఆర్ఐఈఎస్కు 2 అర్జీలు రాగా వివిధ శాఖలకు సంబంధించి 12 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మారేడుమిల్లి ఎన్కౌంటర్ను ధృవీకరించిన లడ్డా

### హిడ్మా సహా ఆరుగురు మృతి చెందారని వెల్లడి

### డెడ్బాడీలను పోస్ట్మార్టమ్ కోసం రంపచోడవరం తరలింపు

**రంపచోడవరం,**

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6-7 గంటల మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు. ఎన్÷-కౌంటర్ ప్రాంతంలో మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించు కున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్టులు ఛత్తీస్ఘడ్కు చెందినవారని గుర్తించామని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని వెల్లడించారు.

# క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు

### రూ.1.25 లక్షల వద్ద కొనసాగుతున్న తులం రేటు

**హైదరాబాద్,**

దేశీయంగా పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలుతగ్గుముఖం పట్టాయి. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.25 లక్షలు పలుకుతోంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ.1.14 లక్షల వద్ద కొనసాగుతోంది. అటు వెండి ధర సైతం కిలో రూ.1.56 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా బంగారం



ధరలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఈనెల 13వ తేదీన 10 గ్రాముల పసిడి రూ.1.30 లక్షల వద్ద ఉంది. ఐదు రోజుల వ్యవధిలో రూ.5వేల మేర తగ్గింది. వెండి కిలో రూ.1.70 లక్షలు ఉండేది. అప్పటితో పోలిస్తే దాదాపు రూ.15వేలు తగ్గింది. అప్పట్లో అంతర్జాతీయంగా ఔన్సు బంగారం 4200 డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు 4010 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ప్రస్తుతం ఔన్సు 49 డాలర్లుగా ఉంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగానూ ధరలు తగ్గుముఖం పట్టాయి. సాధారణంగా బంగారానికి, అమెరికాలోని వడ్డీ రేట్లకు విలోమ సంబంధం ఉంటుంది. ఫెడ్ వడ్డీ రేట్లు పెంచినప్పుడు బంగారం ధర పడుతుంది. తగ్గినప్పుడు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమెరికా డాలర్ బలపడటం, వచ్చే నెల ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు క్షీణించడంతో పసిడికి డిమాండ్ తగ్గింది. దీనికితోడు డాలర్ ఇండెక్స్ బలపడడమూ మరో కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. అమెరికా ప్రభుత్వ షట్డౌన్ ముగిసిన నేపథ్యంలో కీలక ఎకనామిక్ డేటా ఈ వారం వెలువడనుంది. ఫెడ్ గత మీటింగ్కు సంబంధించిన మినిట్స్, సెప్టెంబర్ నెలకు సంబంధించి జాబ్స్ డేటా ఈ బుధ, గురువారాల్లో వెలువడనుంది. ఈ డేటా ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాన్ని, బంగారం ధరలను ప్రభావితం చేయనుంది. వాస్తవానికి వచ్చే నెలలో మరోమారు వడ్డీ రేట్లలో కోత ఉంటుందని తొలుత అంచనాలు ఉన్నప్పటికీ.. ఫెడ్ అధికారులు మాత్రం దీనిని తోసిపుచ్చుతున్నారు.

# విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం లేదు

### ఎపి ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల

**అమరావతి,**

విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ఎ÷-లాంట్ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.




# సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాలు

### ప్రత్యేక అవసరాల పిల్లలకు పంపిణీ

### సమగ్ర శిక్ష ఏపీసీ ఎం.రజనీకుమారి

**విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లాలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అయిదు ప్రాంతాల్లో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.రజనీకుమారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్లలోపు ఉండి, సదరం సర్టిఫికెట్ ఉన్న, పాఠశాలలో నమోదైన విద్యార్థులు అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కోసం తమ మండల భవిత కేంద్రాల్లోని ఐఈఆర్పీలను సంప్రదించవచ్చన్నారు. విజయవాడ అర్బన్కు సంబంధించి ఈ నెల 18న ఎంకే బేగ్ హైస్కూల్లో శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 19న మైలవరం లక్కిరెడ్డి హనిమిరెడ్డి హైస్కూల్లో, ఈ నెల 20న తిరువూరు నియోజకవర్గంలోని కంభంపాడు జెడ్పీహెచ్ఎస్లో శిబిరాలు ఉంటాయన్నారు. ఇదేవిధంగా ఈ నెల 21న నందిగామ జెడ్పీహెచ్ఎస్, నవంబర్ 22న జగ్గయ్యపేట నియోజకవర్గంలోని చిల్లకల్లు జెడ్పీహెచ్లో శిబిరాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలోని వారు శిబిరాలను సద్వినియోగం చేసుకొని అలిమ్కో ద్వారా ఉచితంగా ఉపకరణాలు పొందేందుకు తగిన ధ్రువీకరణపత్రాలతో పేర్లు నమోదు చేయించుకోవాలని రజనీకుమారి తెలిపారు.

# హత్యలు చేసి డోర్ డెలివరీ చేసిన వైసిపి

### గత ప్రభుత్వంపై మంత్రి సత్యకుమార్ విమర్శలు

**విజయవాడ,**

జగన్ హయాంలో హత్యలు చేసి డోర్ డెలివరీ చేశారని సంచలన ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. సోమవారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న రోజుల్లో స్వర్ణాంధ్రప్రదేశ్ని వికసిత్ భారత్గా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈనేపథ్యంలోనే రూ.87 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. 740 ఏకలవ్య మోడల్ స్కూల్స్ తీసుకువచ్చి గిరిజన విద్యార్థుల విద్యని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సోళ్ల బుజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ చైర్మన్గా పదవీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అవగాహన కలిగిన అనుభవం ఉన్న వాళ్లని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంపిక చేశారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే భార్యకు డిజిటల్ అరెస్ట్ వేధింపులు

### ఏడుగురిని అరెస్ట్ చేసిన కడప పోలీసులు

**కడప,**

డిజిటల్ అరెస్టు పేరుతో పలువురిని సైబర్ క్రిమినల్స్ ఇటీవల మోసం చేస్తున్నారు. సైబర్ నేరస్తుల బారిన పడి బాధితులు పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. తాజాగా తెలుగుదేశం పార్టీ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భార్యను సైతం డిజిటల్ అరెస్ట్ చేశారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు పుట్టా సుధాకర్ యాదవ్ . ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు ఏడుగురిని అరెస్ట్ చేశారు కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు. డిజిటల్ అరెస్ట్కు పాల్పడిన నిందితుల్లో ఢిల్లీకు చెందిన ఐడీఎఫ్సీ బ్యాంక్ మేనేజర్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. తమ నుంచి సైబర్ నేరస్తులు రూ. 1.7 కోట్లు మోసం చేశారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

# చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు

### దత్తత నిబంధనలు సరళీకరించాలని సుప్రీం సూచన

**న్యూఢిల్లీ,**

ఇటీవల పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్ పై మీడియాలో వార్తలు సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో చిన్నారుల మిస్సింగ్పై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి ఎనిమిది నిమిషాలకొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు. ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు నాగరత్న. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సూచించింది సుప్రీంకోర్టు. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహించేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి.

# నేరడిగొండలో కొనుగోలు కేంద్రాల పరిశీలన

### అధైర్యపడకండి... అన్నదాతలకు అండగా ఉంటాం

### మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నకెటిఆర్

**ఆదిలాబాద్,**

రైతులు ఎవరూ అధైర్య పడకండి, మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఎల్లవేళలా అండగా ఉంటామని రైతులకు కేటీఆర్ ధైర్యం చెప్పారు. మళ్ళీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుంది.. రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని కేటీఆర్ గుర్తుచేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని కేటీఆర్ అన్నారు. రైతులు అధైర్య పడకూడదని, రైతులకు అండగా బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ఎల్లావేళలా అండగా ఉంటారని అన్నదాతలకు ధైర్యం చెప్పారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని గుర్తుచేశారు. పండించిన పంట కొనే దిక్కులేక, పట్టించుకొనే నాథుడు లేక సంక్షోభంలో చిక్కుకున్న రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. మద్దతు ధర అందక దగాపడ్డ రైతులకు భరోసా ఇచ్చేందుకు పోరుబాట పట్టేందుకు సన్నద్ధమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రంలో రైతులు పడుతున్న అష్టకష్టాలను ఎలుగెత్తి చాటాలని నిశ్చయించింది. ఇందులో భాగంగా కేటీఆర్ ఆదిలాబాద్ పత్తి మార్కెట్ యార్డును సందర్శించారు. బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, బాల్క సుమన్, దివాకర్ రావు, కోనేరు కోనప్ప తదితరులు పాల్గొన్నారు.




తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !

**తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్క య్యయాని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసు కున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు.**

దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూముల పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగ మించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి




ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

## సీఐటీయూ నంద్యాల జిల్లా 3 వ మహాసభలు

**కార్పొరేట్లకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వాలు**

**మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ విమర్శలు**

**నంద్యాల,**

కార్పొరేట్లకు బిజెపి కూటమి ప్రభుత్వాలు అనుకూలమని కార్మిక వర్గం చొరవతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ విధానాన్నీ ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు.సీఐటీయూ నంద్యాల జిల్లా 3 వ మహాసభలు బేతంచెర్ల లో ప్రారంభమయ్యాయి. మహాసభలు ప్రారంభం సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎల్లయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో మాజీ ఎమ్మెల్యే, సిఐటియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ ఉత్పత్తితో కార్మికుల వేతనాలు ముడి పెట్టాలనే చంద్రబాబు ఆలోచన దుర్మార్గమైందని, ఉన్న పరిశ్రమ మొత్తం ఖర్చుల్లో వేతనాలు ఎంత శతమో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుసుకుంటే ఉక్కు పరిశ్రమ నష్టాలకు కార్మికుల పాత్ర ఉందా లేదా అనేది తెలుస్తుందని ఎం ఏ గఫూర్ అన్నారు. విశాఖ ఉక్కును కాపాడటమంటే కార్మికులను తీసి వేయడం కాదని విశాఖ ఉక్కుకు కేందప్రభుత్వం నుండి గనులు కేటాయింపులు చేస్తే ఆ పరిశ్రమకు సహాయం చేసినవాడిగా చంద్రబాబు నాయుడు చరిత్రల్లో మిగిలిపోతారని గఫూర్ అన్నారు. ఆ పరిశ్రమను సైల్ లో విలీనం చేస్తే దాని మనుగడ కు గ్యారంటీ ఉంటుందన్నారు. విశాఖ ఉక్కు పట్ల చిత్త శుద్ధి ఉంటే చంద్రబాబు కేంద ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి సమస్యను పరిష్కారం చేస్తే సహాయం చేసినవాడవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు గత 25 సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరణ చేయలేదని, దీనిపై సీఎం చంద్రబాబుకు ఎలాంటి శ్రద్ధ లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సెస్సును వారి సంక్షేమనికి కాకుండా రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు మల్లించడం కార్మికులపై ప్రేమంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇటీవల సిఐఐ సదస్సు ద్వారా లక్షల కోట్లు పెట్టుబడులు సాధించామని గొప్పలు చెప్పుకోవడం కాదని అపరి శ్రమల్లో పని చేసే కార్మికుల సంక్షేమం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ఆ స్పృహ చంద్రబాబు కు లేదని గఫూర్ విమర్శించారు. కేందప్రభుత్వం కార్పొరేట్ అజెండాతో పెట్టుబడి దారులకు లాభాలు చేకూర్చుతూ కార్మికులకు మొండి చెయ్యి చూపించే అజెండా పాలనా సాగిస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్ ల పేరుతో కార్మికుల హక్కులను హరించిన మోడీ ప్రభుత్వానికి చంద్రబాబు వత్తాసు పలుకుతున్నాడన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి కార్మిక చైతన్యంతో పోరాడినప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆ దిశగా క్షేత్రస్థాయిలో కార్మికులను ఐక్యం చేయడంలో సీఐటీయూ ప్రధాన భూమిక పోషించాలని ఎం ఏ గఫూర్ పిలుపునిచ్చారు. ప్రతినిధుల సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఎసు రత్నం, శోభ రాణి , తోట ముద్దులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆలమూరు నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశెట్టరు. మహాసభలో జిల్లా లోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సౌదీ బస్సు ప్రమాద ఘటపై సిపిఎం దిగ్భ్రాంతి

**విజయవాడ,**

సౌదీ అరేబియాలో ఈరోజు తెల్లవారు ఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన మక్కా యాత్రికులు 42 మంది మృతి చెందడం పట్ల సిపిఐ (యం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. చనిపోయినవారికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందినవారిలో మహిళలు, చిన్నారులున్నట్లు తెలుస్తున్నదని పేర్కొన్నారు. చనిపోయినవారి భౌతికకాయాలను వారి కుటుంబ సభ్యులకు సత్వరమే అందేట్లు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వారి కుటుంబాలను ఆదుకునేందుకు తగిన నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ (యం) విజ్ఞప్తి చేసింది.

## తెలుగు మహిళ కారుపై దుండగుల దాడి

**అనంతపురం,**

ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని కారుపై దుండగులు దాడి చేశారు. ఈ మేరకు ఆమె నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రసాద్ కు పిర్యాదు చేశారు. కాగా సంగా తేజస్విని కారుపై సెప్టెంబరు 9న ఇదివరకే ఒకసారి దుండగులు దాడి చేశారు. అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా తిరిగి రెండోసారి ఆమె కారుపై ఆదివారం రాత్రి సమయంలో దుండగులు దాడి చేసినట్లు చెబుతున్నారు. ఐతే ఇటీవల ఆమె మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అవినీతిపై పలు వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ దాడుల వెనుక వైసీపీ నాయకుల హస్తం ఉందని తేజస్విని వర్గీయులు భావిస్తున్నారు. అయితే పలుమార్లు దాడులకు దిగుతున్న వారిని గుర్తించి పోలీసులు శిక్షించాలని తేజస్విని కోరుతున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక దొడ్డిదారున ఇలా ఆర్థికంగా దెబ్బతీయాలని చూడడం జరిగింది కాదని ఆమె అన్నారు. పోలీసులు ఫిర్యాదులు స్వీకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## హిందూపురం వైఎస్ఆర్సీపీ కార్యాలయంపై దాడి

**కాకినాడ,**

హిందూపురం వైఎస్ఆర్సీపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైయస్ఆర్ సిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన కాకినాడ బాలజి చెరువు వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా మాట్లాడుతూ హిందూపురంలో వైఎస్ఆర్సిపి కార్యాలయంపై జరిగిన దాడిని ఖండించారు. ఇలాంటి దాడుల సంస్కృతి రాష్ట్రంలో మంచిది కాదని ప్రభుత్వం వెంటనే దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వంగా గీతా, మాజీ ఎంపీ తోట నరసింహం, వై.యస్.ఆర్ సిపి ప్రత్తిపాడు ఇంచార్జ్ ముద్రగడ గిరి, వై.యస్.ఆర్ సిపి పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు, వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడుగు నాగమణి, కాకినాడ సిటీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి వెంకట లక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, కాకినాడ జిల్ల, సిటీ అనుబంధ పదవుల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్

**అమరావతి,**

ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి చిట్టిబాబు, ఎల్కే చిన్నప్ప ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రస్తుతం 765 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే 2500 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి 1998 నుంచి ప్రభుత్వ మునిసిపల్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరి మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం లేదని తెలిపారు. అప్పటి నుంచి ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతోనే వైద్యం చేయించుకున్నారు. కరోనా సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు 169 మంది మరణించారని తెలిపారు. వారి ఆరోగ్యం కొరకు కుటుంబ సభ్యులు ఐదు లక్షల నుంచి 25 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ ఫలితం దక్కలేదు వారి కుటుంబ సభ్యులకు ఇంతవరకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. కనుక కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

**ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్**

**ఎన్ఐఎ కస్టడీకి అప్పగించిన పాటియాల కోర్టు**

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన భారీ పేలుడు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేలుడుకు పాల్పడిన ఉమర్‌కు సహకరించిన నిందితుడు అమీర్ రషీద్ అలీని కట్టుదిట్టమైన భద్రత మధ్య పాటియాలా హౌస్ కోర్టు కాంప్లెక్స్‌లోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు ముందు సోమవారం నాడు హాజరుపరిచారు. ఈ మేరకు 10 రోజుల ఎన్ఐఏ కస్టడీకి కోర్టు ఆదేశించింది. ఆ వెంటనే రషీద్‌ను ఎన్ఐఏ కార్యాలయానికి అధికారులు తరలించారు. అమీర్ రషీద్ అలీని కోర్టుకు హాజరుపరిచే సమయంలో మీడియాను అనుమతించలేదు. కోర్టు కాంప్లెక్స్ చుట్టూ ఢిల్లీ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మోహరించారు. అల్లర్ల వ్యతిరేక టీమ్‌నూ సిద్ధం చేశారు. నవంబర్ 10న జరిగిన ఢిల్లీ పేలుడు ఘటనలో 10 మంది మృతిచెందగా, 13మంది గాయపడ్డారు. ఐఈడీ అమర్చి పేల్చిన ఐ20 కారు అమీర్ పేరుతో రిజిస్టర్ కావడంతో ఎన్ఐఏ అతన్ని అదుపులోకి తీసుకుంది. సూసైడ్ బాంబర్ ఉమర్ నబీతో కలిసి ఈ దాడికి అమీర్ రషీద్ కుట్రపన్నినట్టు ఎన్ఐఏ వెల్లడించింది. అమీర్ జమ్మూకశ్మీర్‌లోని పంపోర్‌కు చెందిన వ్యక్తి కాగా, ఉమర్ ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. తదుపరి విచారణలో భాగంగా ఉమర్ ఉపయోగించిన మరో కారునూ ఎన్ఐఏ స్వాధీనం చేసుకుంది. ఇంతవరకూ గాయపడిన బాధితులతో సహా 73మంది సాక్ష్యులను ఎన్ఐఏ విచారించింది. మరోవైపు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్ కేసులో ప్రమేయం, మోసం, ఫోర్జరీకి పాల్పడిన ఆరోపణలపై అల్-ఫలాహ్ యూనివర్శిటీ చైర్మన్‌కు ఢిల్లీ పోలీసులు రెండు సమన్లు జారీ చేశారు. యూజీసీ, ఎన్ఏఏసీ లేవనెత్తిన ఆందోళనలపై రెండు ఎఫ్ఐఆర్‌లనూ నమోదు చేశారు. యూనివర్శిటీ గుర్తింపు క్లెయిమ్స్‌పై జరిపిన సమీక్షలో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్టూ గుర్తించారు.

## ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది

**ఇది కేవలం ట్రైలర్ మాత్రమే**

**పాక్ మళ్లీ తెగిస్తే ఇక అంతే సంగతులు**

**చాణక్య రక్షణ సదస్సులో జనరల్ ద్వివేది**

**న్యూఢిల్లీ,**

: పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై జరిపిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. గతేడాది చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఒక ట్రైలర్ మాత్రమేనని, పొరుగుదేశం మళ్లీ దారి తప్పితే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన 'చాణక్య రక్షణ సదస్సు'లో ఆయన మాట్లాడుతూ, 88 గంటలపాటు సాగించిన 'ఆపరేషన్ సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. 'భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లు ఎదురైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ తిరిగి దారి తప్పితే ఎలా బాధ్యతగా వ్యవహరించాలో గుణపాఠం నేర్పిస్తాం' అని జనరల్ ద్వివేది అన్నారు. ఎప్పుడు ఆపరేషన్ చేపట్టినా దాని నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని, త్రివిధ దళాల మధ్య సమన్వయం, సరఫరాలు సక్రమంగా అందేలా చూసుకోవడం, ప్రతి దశలోనూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి చాలా కీలకమైనవిగా 'ఆపరేషన్ సిందూర్' నుంచి గ్రహించినట్టు చెప్పారు. అతి తక్కువ సమయం లోనే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, ప్రతి దశలోనూ సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం అనివార్యమని చెప్పారు. బలగాల మధ్య సమన్వయం చాలా అవసరమని, అందులోనూ యుద్ధాలు ఇవాళ బహుళ మాధ్యమాల్లో జరుగుతున్నాయని అన్నారు. భూమి, ఆకాశం, సైబర్ రంగం, సమాచార యుద్ధం... వెరసి సమగ్ర యుద్ధం అవుతోందన్నారు. ఆర్మీ మాత్రమే యుద్ధం సాగించలేదని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా యుద్ధం సాగించాల్సి ఉంటుందని చెప్పారు. ఇవాళ యుద్ధం అంటూ వస్తే ఎన్ని గంటలు జరుగుతుందో చెప్పలేమని, ఆపరేషన్ సిందూర్ 88 గంటలపాటు సాగించామని, వచ్చేసారి నాలుగు నెలలైనా కావచ్చు, నాలుగేళ్లూ పట్టవచ్చని అన్నారు. ఇలాంటప్పుడు యుద్ధానికి సరిపడినన్ని ఆయుధాలు మన వద్ద ఉన్నాయా? అనేది చూసుకోవాలని, లేనిపక్షంలో అందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రఘటన అనంతరం భారత్ తీసుకువచ్చిన 'న్యూ నార్మల్' విధానంపై మాట్లాడుతూ, ఒకే సమయంలో చర్చలు, ఉగ్రవాదం కొనసాగలేవని చాలా స్పష్టంగా ఈ విధానంలో చెప్పడం జరిగిందన్నారు. ఒక దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుంటే, అది ఇండియాకు ఆందోళన కలిగించే విషయమని, ప్రగతిని ఇండియా కోరుకుంటోందని, అందుకు అవరోధం కలిగించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. శాంతియుత పక్రియకు భారత్ సహకరిస్తుందని, అప్పటివరకూ ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తున్న వారికి ఒకే రీతిన గుణపాఠం చెబుతుందని అన్నారు. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితిపై మాట్లాడుతూ, 370వ అధికరణ రద్దు తర్వాత ఉగ్రవాద ఘటనలు తగ్గాయని చెప్పారు.

## మన చిన్న కమ్మ ఎక్కడ?

**విశాఖ సదస్సులో కనిపించడంలేదు**

**వైసీపీ నేత అంబటి రాంబాబు ఎద్దేవా**

**అమరావతి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సును ప్రస్తావిస్తూ ఆయనపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు.తన అధికారిక ఎక్స్ ఖాతాలో అంబటి రాంబాబు నేడు ఓ పోస్ట్ పెట్టారు. "విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన సమ్మిట్‌లో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా! అని ఆయన ప్రశ్నించారు. ఈ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు పవన్ కల్యాణ్‌ను కూడా ఆయన ట్యాగ్ చేశారు. ప్రస్తుతం అంబటి చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తమ అధినేత జగన్మోహన్ రెడ్డి విశాఖను బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌తో పోటీపడే నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. కానీ కూటమి నేతలు అధోగతి పాలుచేస్తున్నారని వ్యాఖ్యానించారు. "బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ తో పోటీపడే విధంగా విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తానని జగన్ గారు చెప్పారు. పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి విద్య మాత్రమే... అని భావించి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. విద్య , వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేశారు. కట్ చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒకవైపు కల్తీ మద్యాన్ని విస్తరించి, విద్య, వైద్యాన్ని పేద మధ్యతరగతి ప్రజలకు దూరం చేశారు. దీనికి తోడుగా విశాఖ బీచ్ లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే సౌకర్యాన్ని కల్పించి , గోవాతో పోటీ పడే విధంగా విశాఖ బీచ్ ఉండాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అంటున్నారు! రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలు చేస్తున్నది ఎవరు? మీరే గమనించండి!" అంటూ శ్యామల సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## కృత్రిమ మేధతో ఉద్యోగాలకు ముప్పులేదు

**విశాఖపట్టణం**

కృత్రిమ మేధ (ఏఐ) మానవాళికి ముప్పు కాదని, అది మానవత్వాన్ని మరింతగా తీర్చిదిద్దుతుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రతి పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుందని తాను బలంగా నమ్ముతున్నానని ఆయన తెలిపారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ సదస్సులో రెండో రోజు 'ఏఐ-భవిష్యత్తులో ఉద్యోగాలు' అనే అంశంపై జరిగిన చర్చలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏఐని అందిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు విధాలుగా ముందుకెళ్తోంది. పునఃనైపుణ్యం, పునర్నిర్వచించడం , పునఃఊహించడం ( అనే త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నాం. ఇందుకోసం ప్రత్యేకంగా 'నైపుణ్యం' అనే ప్లాట్‌ఫామ్‌ను కూడా రూపొందించాం" అని వివరించారు. ఐటీ రంగం ద్వారానే పారిశ్రామికవేత్తలు వేగంగా అభివృద్ధి సాధిస్తారని లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని వ్యాపారవేత్తల ఆదాయాన్ని గణనీయంగా పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. "నెలకు రూ.50 వేలు సంపాదించే వ్యాపారవేత్త రూ.లక్ష సంపాదించేలా, రూ.5 లక్షలు సంపాదిస్తుంటే దానిని రూ.25 లక్షలకు పెంచేలా ప్రోత్సహిస్తాం. ఇలా చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చగలుగుతాం" అని ఆయన అన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## జడేజా స్పిన్ మాయాజాలం


**రెండో ఇన్నింగ్స్ లో కుప్పకూలిన దక్షిణాఫ్రికా**

**భారత్‌పై 63 పరుగుల స్వల్ప ఆధిక్యం**

**భారత్ 189 పరుగులకు ఆలౌట్**

**రసవత్తరంగా సాగుతున్న తొలి టెస్టు**

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆటలో టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా తన స్పిన్‌తో అద్భుతం చేశాడు. పెవిలియన్ ఎండ్ నుంచి సుడులు తిరిగే బంతులు విసిరి సఫారీ బ్యాటింగ్ లైనప్‌ను అతలాకుతలం చేశాడు. జడేజా ధాటికి రెండో రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్‌లో 35 ఓవర్లలో 93 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. కేవలం 63 పరుగుల ఆధిక్యంలో ఉన్న దక్షిణాఫ్రికా ఓటమి అంచున నిలిచింది. ఈ మ్యాచ్ మూడో రోజే ముగిసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 189 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్‌కు 30 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. కేఎల్ రాహుల్ (39), వాషింగ్టన్ సుందర్ (29) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ హార్మర్ 4 వికెట్లు, మార్కో యన్సెన్ 3 వికెట్లతో ఆకట్టుకున్నారు. స్వల్ప ఆధిక్యం మాత్రమే కావడంతో మ్యాచ్ సమంగా ఉందని అంతా భావించారు. దీనికి తోడు మెడ నొప్పితో శుభ్‌మన్ గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడం భారత్‌కు ఇబ్బందిగా మారింది. కానీ, భారత స్పిన్నర్లు రంగంలోకి దిగాక మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. ముఖ్యంగా రవీంద్ర జడేజా తన స్పిన్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. ఈడెన్ గార్డెన్స్ పిచ్ రెండో రోజు స్పిన్నర్లకు స్వర్గధామంగా మారింది. పిచ్ పై పగుళ్ల కారణంగా బంతి అనూహ్యంగా బౌన్స్ అవుతూ, షార్ప్ గా టర్న్ అవ్వడంతో బ్యాటింగ్ చేయడం కష్టసాధ్యంగా మారింది. ఈ అవకాశాన్ని జడేజా అద్భుతంగా సద్వినియోగం



చేసుకున్నాడు. ఐడెన్ మార్‌క్రమ్‌ను స్వీప్ షాట్ ఆడేలా ప్రేరేపించి, షార్ట్ లెగ్‌లో ధ్రువ్ జురెల్ చేతికి చిక్కేలా చేశాడు. ఆ తర్వాత కాసేపటికే వియాన్ ముల్డర్‌ను బోల్తా కొట్టించి స్టాండిన్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చేలా చేశాడు. అదే ఓవర్‌లో టోనీ డి జోర్జిని కూడా పెవిలియన్‌కు



పంపాడు. ట్రిస్టన్ స్టబ్స్‌ను ఒక అద్భుతమైన బంతితో క్లీన్ బౌల్డ్ చేసి సఫారీల పతనాన్ని శాసించాడు. ఒక ఎండ్‌లో కెప్టెన్ టెంబా బవుమా (29 నాటౌట్) నిలకడగా ఆడుతున్నా, మరో ఎండ్‌లో వికెట్లు టపటపా రాలిపోయాయి. కైల్ వెర్రెయిన్ భారీ షాట్‌కు ప్రయత్నించి అక్షర్ పటేల్ బౌలింగ్‌లో మిడిల్ స్టంప్‌ను పోగొట్టుకున్నాడు. ఆట ముగిసే కొద్ది నిమిషాల ముందు కుల్దీప్ యాదవ్ కూడా తన ఖాతాలో వికెట్ వేసుకున్నాడు. మార్కో యన్సెన్ కొట్టిన బంతిని స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ రెండు ప్రయత్నాల్లో పట్టుకుని దక్షిణాఫ్రికాను మరింత కష్టాల్లోకి నెట్టాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ పిచ్‌పై 125 పరుగుల లక్ష్యం కూడా ఛేదించడం కష్టమే. అయితే ఆ లక్ష్యాన్ని నిర్దేశించాలంటే సఫారీలు తమ ప్రస్తుత స్కోరును దాదాపు రెట్టింపు చేయాల్సి ఉంటుంది. చేతిలో కేవలం 3 వికెట్లు మాత్రమే ఉన్నందున అది దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. దీంతో ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో భారత్ విజయం దాదాపు ఖాయమైనట్లే. మూడో రోజు తొలి సెషన్‌లోనే మ్యాచ్ ఫలితం తేలిపోయే అవకాశాలున్నాయి.

## టెస్టుల్లో పంత్ సరికొత్త చరిత్ర..

టీమిండియా వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. భారత మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల





రికార్డును పంత్ అధిగమించాడు. దక్షిణాఫ్రికాతో కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో కేశవ్ మహరాజ్ బౌలింగ్‌లో లాంగ్-ఆన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన పంత్, ఈ ఫార్మాట్‌లో 92వ సిక్సర్‌ను నమోదు చేశాడు. దీంతో 91 సిక్సర్లతో ఉన్న సెహ్వాగ్ రికార్డు బద్దలైంది. ఇదే మ్యాచ్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయంతో మైదానాన్ని వీడాడు. కేవలం మూడు బంతులు ఆడిన తర్వాత మెడ నొప్పితో ఇబ్బంది పడటంతో అతడు రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.

## ఆర్‌ఆర్ హెడ్ కోచ్‌గా సంగక్కర

ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఫ్రాంచైజీలన్నీ పక్కా ప్లానింగ్‌తో సిద్ధమవుతున్నాయి. మెగా ఆక్షన్‌కు ముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను సెట్ చేసుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో, ఒక టాప్ ఫ్రాంచైజీ పెద్ద సంచలనమే సృష్టించింది. గత సీజన్ (2025)లో ఇండియన్ లెజెండ్‌ను ఎంతో ఆర్భాటంగా హెడ్ కోచ్‌గా తెచ్చుకున్న ఆ టీమ్, ఇప్పుడు ఈ సీజన్‌కు అతన్ని పక్కనపెట్టింది. ఆ ప్లేస్‌లోకి, తమ పాత కోచ్‌నే మళ్లీ వెనక్కి రప్పించింది. రాజస్థాన్ రాయల్స్ (%==%) ఫ్రాంచైజీ సోమవారం పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు తమ హెడ్ కోచ్‌గా శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కర తిరిగి వస్తున్నట్లు ప్రకటించింది. 2025 సీజన్‌లో రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా వ్యవహరించగా, ఇప్పుడు ఒక్క సీజన్ తర్వాతే అతన్ని తప్పించి, మళ్లీ పాత కోచ్‌కే బాధ్యతలు అప్పగించారు. సంగక్కర 2021 నుంచి 2024 వరకు హెడ్ కోచ్‌గా పనిచేశాడు. అతని కోచింగ్‌లోనే రాజస్థాన్ 2022లో ఫైనల్ చేరింది, 2024లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు మళ్లీ అదే ఫామ్ రిపీట్ చేయాలని టీమ్ భావిస్తోంది.సంగక్కర కేవలం హెడ్ కోచ్‌గానే కాదు, తన పాత రోల్ అయిన 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా కూడా కొనసాగుతాడు. ఈ డ్యూయల్ రోల్‌పై ఫ్రాంచైజీ ఓనర్ మనోజ్ బదాలే క్లారిటీ ఇచ్చారు. "ప్రస్తుత స్టేజ్‌లో జట్టుకు ఏం కావాలో చూశాం. సంగక్కర నాయకత్వం, జట్టుతో అతనికి ఉన్న బాండింగ్, రాయల్స్



కల్చర్ గురించి అతనికున్న లోతైన అవగాహన ఇవన్నీ జట్టుకు సరైన స్థిరత్వాన్ని ఇస్తాయని నమ్మాం," అని అన్నారు. ఒక లీడర్‌గా సంగక్కరపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అతని ప్రశాంతత, తెలివితేటలు జట్టును నెక్స్ట్ ఫేజ్‌కు తీసుకెళ్తాయని బదాలే తెలిపారు. హెడ్ కోచ్ మార్పుతో పాటు, మిగిలిన కోచింగ్ స్టాఫ్‌లో కూడా రాజస్థాన్ రాయల్స్ కీలక మార్పులు చేసింది. విక్రమ్ రాథోడ్‌కు ప్రమోషన్ ఇస్తూ 'లీడ్ అసిస్టెంట్ కోచ్'గా నియమించింది. అయితే, న్యూజిలాండ్ మాజీ పేసర్ షేన్ బాండ్ మాత్రం బౌలింగ్ కోచ్‌గా యథాతథంగా కొనసాగుతాడు. వీరితో పాటు, ట్రెవర్ పెన్నీ అసిస్టెంట్ కోచ్‌గా, సిద్ లహిరి పెర్ఫార్మెన్స్ కోచ్‌గా తిరిగి జట్టులోకి వచ్చారు. మొత్తం మీద, ద్రవిడ్‌ను పక్కనపెట్టి, సంగక్కర లీడర్‌షిప్‌లో 2026 సీజన్‌కు పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగాలని రాజస్థాన్ రాయల్స్ గట్టిగా ఫిక్స్ అయినట్లు కనిపిస్తోంది. ఈ కోచింగ్ మార్పు ఇప్పుడు ప్లేయర్లపై పెద్ద ఇంపాక్ట్ చూపించనుంది. రాహుల్ ద్రవిడ్ వచ్చి ఒక్క సీజన్ మాత్రమే అవ్వడంతో, అతను సెట్ చేసుకున్న ప్లాన్స్ అన్నీ పక్కకు వెళ్లినట్లే. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితమే జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ టీమ్‌ను వీడిన టైమ్‌లో, ఇప్పుడు కోచ్‌ను కూడా మార్చడం గమనార్హం. జట్టుకు ఒక 'స్ట్రాంగ్' లీడర్‌షిప్ అవసరం.

## మైఖేల్ వాన్ నోటి దురుసు

భారత్ అంటే ఎప్పుడూ అక్కసు వెళ్లగక్కే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ మరోసారి తన నోటికి పని చెప్పాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన పరాజయంపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. అనుకూలంగా ఉండే పిచ్‌లను తయారు చేసుకొని ప్రత్యర్థులను ఓడించాలని భావిస్తే ఇలాంటి పరాజయాలే ఎదురువుతాయని శాపనార్థాలు పెట్టాడు. టీమిండియాకు తగిన శాస్తి జరిగిందని ట్వీట్ చేశాడు.'ఇలాంటి చెత్త పిచ్‌ను తయారు చేసినందుకు వరల్డ్ ఛాంపియన్స్ చేతిలో మీరు ఓడిపోవాల్సిందే.'అని మైఖేల్ వాన్ ట్వీట్ చేశాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉండే వికెట్‌ను తయారు చేయించుకున్న టీమిండియా నలుగురి స్పిన్నర్లతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాను



ఓడించాలనుకుంది. అందుకు తగ్గట్లుగానే తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకొని తొలి రెండు రోజుల ఆటలో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. మ్యాచ్ ప్రారంభానికి నాలుగు రోజుల ముందు నుంచి పిచ్‌పై వాటరింగ్ చేయకపోవడంతో బ్యాటింగ్‌కు ప్రతికూలంగా మారింది. పిచ్‌పై పగుళ్లు ఏర్పడి తొలి రోజు నుంచే బంతి టర్న్ అవ్వడంతో పాటు అనూహ్యంగా బౌన్స్ అయ్యింది. దాంతో పరుగులు రాబట్టేందుకు బ్యాటర్లు తెగ ఇబ్బంది పడ్డారు. అయితే తమ గోతిలో తామే పడ్డట్లు టీమిండియా ఈ స్పిన్ ఉచ్చును తమ మెడకే బిగించుకొని మూల్యం



చెల్లించుకుంది. నాలుగో ఇన్నింగ్స్ సమయంలో పిచ్ మరింత ప్రమాదకరంగా మారడంతో భారత బ్యాటర్లు 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని చేధించలేకపోయారు.మరోవైపు ఈ పిచ్‌పై వచ్చిన విమర్శలను గంభీర్ తప్పుబట్టాడు. ఈ పిచ్ మరీ అంత ప్రమాదకరంగా లేదని, ఓపికగా బ్యాటింగ్ చేస్తే పరుగులు రాబట్టవచ్చని చెప్పాడు. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. గతంలో స్పిన్ బౌలింగ్ ఆడలేకనే న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరోసారి స్పిన్ ఉచ్చులోనే పడి మూల్యం చెల్లించుకుంది. భారత క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తొలిసారి క్లీన్ స్వీప్ అయ్యింది.

## గువాహటి టెస్ట్‌కు టీమిండియా కసరత్తు

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా చేతిలో తొలి టెస్ట్ మ్యాచ్ ఓడిపోయిన భారత క్రికెట్ జట్టు, ఇప్పుడు రెండో టెస్ట్ కోసం తీసుకుంటున్న నిర్ణయం నిజంగా ఆశ్చర్యకరం. ఈ నిర్ణయం వల్ల గువాహటిలో జరగబోయే చివరి టెస్ట్‌లో కూడా టీమిండియా ఓడిపోయే ప్రమాదం ఉందని క్రికెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదికల ప్రకారం భారత జట్టు సాధారణంగా మ్యాచ్ ముగిసిన వెంటనే తదుపరి వేదికకు వెళ్తుంది. కానీ ఈసారి కోల్‌కతాలో ఓడిపోయిన తర్వాత కూడా టీమిండియా అక్కడే ఉండిపోయింది. మంగళవారం రోజు ఈడెన్ గార్డెన్స్‌లోనే ప్రాక్టీస్ చేయాలని జట్టు నిర్ణయించుకుంది. జట్టు కోల్‌కతాలో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే, గువాహటిలో కూడా కోల్‌కతా పిచ్‌లాంటిదే తయారు చేయాలని మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి. కోల్‌కతాలో స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్ ఘోరంగా విఫలమయ్యారు. అయినా సరే, గువాహటిలో కూడా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్‌నే తయారు చేయాలని టీమిండియా మొగ్గు చూపుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గువాహటిలో భారత్-సౌతాఫ్రికా మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా స్పిన్‌కు అనుకూలించే వికెట్‌ను తయారు చేస్తే, భారత బ్యాట్స్‌మెన్‌కు మళ్లీ కష్టాలు తప్పకపోవచ్చు. గతంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-3 తేడాతో ఓడిపోయింది. వెస్టిండీస్‌పై గెలిచినా, వారికి నాణ్యమైన స్పిన్నర్లు లేరు. కానీ ఇప్పుడు సౌతాఫ్రికా జట్టులోని స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌ను బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఇలాంటి సమయంలో కూడా పిచ్ స్వభావాన్ని మార్చకుండా స్పిన్ పిచ్‌పైనే ఆధారపడాలని అనుకోవడం క్లీన్ స్వీప్ ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని విమర్శలు వినిపిస్తున్నాయి.టీమిండియాకు మరో ముఖ్యమైన ఆందోళన ఏమిటంటే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉండకపోవడం. తొలి టెస్ట్ సమయంలో ఆయన మెడకు గాయం కావడంతో ఐసీయూలో కూడా చికిత్స తీసుకున్నారు. దీంతో గువాహటి టెస్ట్‌లో గిల్ ఆడటం కష్టమే అని తెలుస్తోంది. ఒకవేళ గిల్ ఆడకపోతే అతని స్థానంలో యువ ఆటగాళ్లు సాయి సుదర్శన్ లేదా దేవదత్ పడిక్కల్‌లో ఒకరికి తుది జట్టులో అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కెప్టెన్ లేకపోవడం, పైగా పిచ్ విషయంలో రిస్క్ తీసుకోవడం.. ఇవన్నీ కలిపి గువాహటి టెస్ట్ ఫలితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూడాలి.



# పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

## ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి

## లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా

## వరంగల్ ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు

**వరంగల్, అక్షరకలం ప్రతినిధి**

పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవైసార్లు ఢిల్లీకి



వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు



రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మేలుకోకపోతే తెల్ల బంగారం పత్తిని తెచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించాక పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. తెలంగాణలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, బీజేపీ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సీసీఐ తుగ్లక్ వంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులన్నీ రెండు రోజులుగా మూతపడ్డాయి. పత్తి రైతులంతా అయోమయంలో ఉన్నారు. ఈరోజు రైతులకు పత్తిని అమ్ముకోవడానికి అవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పత్తికి మద్దతు ధర రూ. 8,100. కానీ, రూ.6 వేలకే రైతులు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. క్వింటాల్ మీద రూ.2000ల చొప్పున పత్తి రైతులు నష్టపోతున్నారు. మాటల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపించి, చేతల్లో నరకం చూపిస్తున్నాయని అన్నారు. వరదలు, తుఫాన్‌ల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతే తుగ్లక్ నిర్ణయాలతో మరింత ఇబ్బంది పెట్టడం సరికాదు. ఒకవైపు అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిపోయింది. పంట చేనులన్నీ దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 8 నుంచి 12 శాతం తేమ విధానాన్ని సవరించి, కపాస్ యాప్ ని రద్దు చేయండి. స్మార్ట్ ఫోన్లు లేకపోవడం వల్ల కపాస్ యాప్‌లో నమోదు చేయడం రైతులకు కష్టమైన పని. గత సంవత్సరం లాగానే 12 క్వింటాల పత్తి కొనాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కసారి కూడా నోరు విప్పరు. రైతుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడగరు. కేసీఆర్‌ని, బీఆర్ఎస్‌ని తిట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు మరో పని చాతకాదు. కాంగ్రెస్ ప్రశ్నించదు. బీజేపీ అడగదు అంటూ మండిపడ్డారు. రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా?. యూరియా బస్తాల కోసం రైతులను లైన్‌లో నిల్చోపెట్టినందుకు విజయోత్సవాలా?. ములుగు నియోజకవర్గంలో చింతకుంట, మంగపేట మండలాల నుంచి వచ్చిన రైతు వెంకటేశ్వర్లు, రైతు లక్ష్మయ్య మక్కలు అమ్మడానికి ఎనుమాముల మార్కెట్‌కి వచ్చారు. క్వింటల్ మక్కలు రూ.1800 కు రైతులు





అమ్ముతున్నారు, రూ.2400 మక్కకు మద్దతు ధర. మక్క రైతులు ఒక క్వింటాలకు రూ.570 నష్టపోతున్నారు. ఎవరికైనా మక్క రైతులకు పైసలు విడుదల చేశారా అని మార్క్ ఫెడ్ అధికారులను అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని సమాధానం ఇచ్చారు. పోయిన యాసంగిలో రైతులకు రావలసిన రూ.1,100 కోట్ల బోనస్‌ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం కొన్న రైతులకు కూడా రూ.1,400 కోట్ల బకాయిలు పడ్డాయి. పంటల భీమా తెస్తామన్న కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అయినా పంటల బీమాను రైతులకు అందించడంలో విఫలమైంది. పంటల బీమా ఉండి ఉంటే నష్టపోయిన పంటకు రైతులకు నష్టపరిహారాలు అందేది కదా. బోనస్ ఎగ్గొడివితి. రైతుబంధు రెండు పంటలకు ఎగబెట్టింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కరెంటు నుండి కాంట దాకా అన్నీ సమస్యలే. కరెంటు లోవోల్టేజ్ వల్ల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. రైతుబంధు రాదు. రుణమాఫీ జరగదు. బోనస్ ఎగ బెడతావు. పంటల బీమా లేదు. ఇంతే కదా రేవంత్ రెడ్డి. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా? అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ ఢిల్లీకి పోయి ప్రధానమంత్రిని కలిసి నిబంధనలు ఎత్తివేసి పత్తికొనే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వరంగల్ వరదల్లో 20 వేల ఇండ్లు మునిగిపోయాయి. సకాలంలో గేట్లు ఎత్తి ఉంటే వరంగల్ నగరం మునిగిపోయేది కాదు. మునిగిపోయిన ఇళ్లకు రూ. 15 వేలు ఇస్తామన్నారు. రెండు నెలలు అయింది ఒక రూపాయి ఇవ్వలేదు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు

## బతికున్న వారు వెంటనే లొంగిపోవావాలి

## కేంద్రమంత్రి బండి సంజయ్ హితవు

**వేములవాడ, అక్షరకలం ప్రతినిధి**

:అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దీనిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, అగ్రనేత హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం రంప చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు 2026 మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపరేషన్ కగార్‌ను తెరపైకి తీసుకు వచ్చి.. మావోయిస్టులు లక్ష్యంగా వారి ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. దాంతో వేలాది మంది మావోయిస్టులు మరణించారు. వందలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మార్చి నెలాఖరు నాటికి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బండి వ్యాఖ్యలు ప్రాధన్యం సంతరించుకున్నాయి.

# చిత్తడి నేలల గుర్తింపు కార్యక్రమాన్ని ఈ నెల 22 నాటికి పూర్తి చేయాలి..

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపు కార్యక్రమాన్ని శనివారం నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా చిత్తడి నేలల సంరక్షణ, నిర్వహణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చిత్తడి నేలల గుర్తింపును పూర్తి చేయాలని, అనంతరం జిల్లా స్థాయి కమిటీ సూచనల మేరకు చిత్తడి నేలల సర్వే, నిర్ధారణ, నోటిఫికేషన్ వంటివి పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, జిల్లా ఇరిగేషన్ అధికారి నాగరాజు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు, హాజరయ్యారు.

# విద్యార్థుల సమస్యలపై వీసీ కి ఫిర్యాదు

**అక్షరకలం - నల్గొండ టౌన్**

నల్లగొండ జిల్లాలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ఆధ్వర్యంలో యూనివర్సిటీ వీసీ ఆల్తాఫ్ హుస్సేన్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున మాట్లాడుతూ ముఖ్యంగా యూనివర్సిటీలో తాగునీటి సమస్య, లైబ్రరీలో పుస్తకాలు పూర్తిస్థాయిలో లేకపోవడం, క్రీడా మైదానం సరిగా లేకపోవడం క్రీడా కిట్స్ లేకపోవడం, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలు ఇవ్వకపోవడం వంటి పలు సమస్యలపై వీసీ ఆల్తాఫ్



హుస్సేన్ గారికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. లేనియెడల బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు పాక రవి, ఇటుకల రామచంద్ర, సచీన్, శేఖర్, విజయ్ కుమార్, రామక్రిష్ణ, ఆంజనేయులు, సింగరి శివ, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను రక్షించండి

## కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18:**

తెలంగాణ పత్తి రైతుల సమస్యలను పరిష్కరించి, వారిని రక్షించాలని, 2025%- 26 పత్తి కొనుగోలు సీజన్ నేపథ్యంలో, కేంద్ర టెక్స్టైల్స్ యూనియన్ మంత్రి గిరిరాజ్ సింగ్ కు మంగళవారం పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణ అధికారిక లేఖ పంపి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ, సీసీఐ ప్రతిపాదించినట్టు రాష్ట్ర సగటు పత్తి దిగుబడిని 11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించడం తప్పు నిర్ణయమని అన్నారు. ఈ అంచనా రాష్ట్రంలోని 33 జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ సమర్పించిన ధృవీకరించిన డేటాకి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం 6,680 ఎంఎంటిలు పత్తి కొనుగోలు కాగా, 3,175 మంది రైతులు లబ్ధి పొందారని, పత్తి కొనుగోలు మొత్తం విలువ 52.25 కోట్లు, అందులో 15.04 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతుల పరిస్థితి మరింత దెబ్బతీస్తుందని, దిగుబడి అంచనాలను తగ్గించే నిర్ణయాన్ని పునరుద్ధించాలని కోరారు.



అదేవిధంగా పత్తి మిల్లర్లు, ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సూచించిన మాయిశ్చర్ నార్మ్స్, ఎల్1/ఎల్2 విభజన సమస్య, స్లాట్ బుకింగ్ కష్టాలు, జిన్నింగ్ మిల్లుల కార్యకలాపాల సమస్యలు వంటి అంశాలను కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సానుకూల చర్యలను ఎంపీ ప్రశంసించారు. టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్, 176 మార్కెట్ యార్డుల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, సీసీఐతో కలిసి జిన్నింగ్ మిల్లుల మ్యాపింగ్, అవగాహన కార్యక్రమాలు రైతులకు మేలు చేస్తాయని తెలిపారు. రాష్ట్ర సగటు పత్తి దిగుబడి 11.74 క్వింటాళ్లుగా కొనసాగించాలని, మాయిశ్చర్ పరిమితిని 20 శాతం వరకు సడలించాలని, మిల్లర్లు, ట్రేడర్స్ అసోసియేషన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ పలు సూచనలతో రైతులకు న్యాయమైన ధరలు, సాఫీ కొనుగోలు ప్రక్రియ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

# పథకం ప్రకారమే మహిళా జర్నలిస్టులపై అసభ్యకర పోస్టులు

## -మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసిన ప్రతినిధి బృందం

## -కఠినచర్యలు తప్పవుకమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదా

**హైదరాబాద్, అక్షర కలం**

మహిళా జర్నలిస్టులపై సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్న బెదిరింపులు, అసభ్యకర పోస్టులు, దుర్భాషలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, వీటిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదా హామీ ఇచ్చారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నేతృత్వంలో స్వతంత్ర జర్నలిస్టు తులసి చందు సహా మహిళా జర్నలిస్టుల ప్రతినిధి బృందం కమిషన్ చైర్ పర్సన్ ను కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. మహిళా జర్నలిస్టులపై జరుగుతున్న నిరంతర ట్రోలింగ్, వేధింపులు, బెదిరింపులు, అసభ్య దాడుల వివరాలను వారు అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ప్రతినిధి బృందం ట్రోలింగ్ స్వరూపాన్ని చూపించే అనేక వీడియోలను చైర్ పర్సన్ కు ప్లే చేసి చూపించింది. పలు సోషల్ మీడియా హ్యాండిల్లు నిరంతరం విద్వేష వ్యాఖ్యలు, అసభ్య పోస్టులు, దాడులు చేస్తూ మహిళా జర్నలిస్టులను అవమానించాలని, భయపెట్టాలని చూస్తున్నాయని వారు తెలిపారు.తమపై "క్రమబద్ధమైన ఆన్‌లైన్ వేధింపుల ధోరణి" కొనసాగుతోందని తెలిపారు. కొన్ని హ్యాండిల్లు, ఉద్దేశపూర్వకంగా అసభ్యకరమైన వ్యాఖ్యలు, ప్రాణహానికర బెదిరింపులు, అవహేళనాత్మక పోస్టులు, వీడియోలు షేర్ చేస్తున్నాయని చెప్పారు.ఈ ట్రోలింగ్ భయం కలిగించడం, తమ వృత్తిపరమైన పనిని అడ్డుకోవడమే లక్ష్యంగా కనిపిస్తోందని వారు పేర్కొన్నారు. విద్వేషపూరిత, మతపరమైన ఉద్రిక్తత కలిగించే కంటెంట్‌ను కూడా ఈ హ్యాండిల్లు విస్తృతంగా పోస్ట్ చేస్తున్నాయని తెలిపారు.సంబంధిత హ్యాండిల్లు, వ్యక్తులపై దర్యాప్తు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆన్‌లైన్%-%భౌతిక రక్షణను కల్పించాలని కోరారు. ఈ వేధింపులు మీడియా స్వేచ్ఛపై దాడి మాత్రమేనని, మహిళా జర్నలిస్టుల గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని చెప్పారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

**ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !**

**నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన**

**విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ**

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచి వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# రైతు సంక్షేమం కోసమే సహకార సంఘాల ఏర్పాటుతోనే రైతులకు మేలు....





**- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...**

**- సమావేశానికి హాజరైన రైతులు...**

**కొల్చారం, నవంబర్ 18 (అక్షర కలం):-**

రైతుల సంక్షేమం కోసమే సహకార సంఘాలు ఏర్పాటు అయినట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో సహకార సంఘం చైర్మన్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సహకార వారోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల బారి నుండి రైతులను కాపాడడం కోసం రైతులకు వ్యవసాయ రంగంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో పెట్టుబడులకు సాయం అందించడం కోసమే సహకార సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. సహకార సంఘంలో విత్తనాల విక్రయం నుండి పండిన పంట విక్రయించే వరకు రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది అన్నారు. గతంలో సహకార సంఘాలు కేవలం రుణ పంపిణీకి మాత్రమే పరిమితం అయ్యేవని కానీ ప్రస్తుతం సహకార సంఘాలలో విత్తనాలు ఎరువులు పురుగుమందులు విక్రయం పండిన పంటను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొన్ని మిల్లులకు పంపడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సహకార సంఘాలు బలోపేతం అవుతున్నాయని లాభాల బాట పడుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. తక్కువ వడ్డీకి ఎక్కువ రుణాలను రైతులకు అందించే ఏకైక సంస్థ సహకార సంఘాలు అన్నారు సహకార సంఘాల ద్వారా పాలు అమ్ముకోవడానికి మోటార్ సైకిళ్ళు కొనుగోలు కురుణాలు, డైరీ ఫార్మ్, కోళ్ల ఫారాల ఏర్పాటుకురుణాలు వ్యవసాయ స్వల్పకాలిక రుణాలు ట్రాక్టర్లకు రుణాలు గృహ రుణాలు లాంటి ఎన్నో రకాల రుణాలను అందిస్తుందని కమర్షియల్ బ్యాంకులతో పోలిస్తే సహకార సంఘాలలో వడ్డీ తక్కువగా ఉంటుందని సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీ కూడా ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పాలకవర్గం బాధ్యతలు చేపట్టే సమయానికి రంగంపేట సహకార సంఘం లో రూ.65 లక్షల అప్పులో ఉండగా ప్రస్తుత పాలకవర్గం అప్పులన్నీ రూ.20 లక్షలు నగదు నిలువ ఉంచడం గర్వించదగ్గ విషయమన్నారు. రంగంపేటలో షెడ్డు నిర్మాణం, ఎనగండ్ల సహకార సంఘం స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు సంగం అభివృద్ధితో పాటు రైతుల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగి రమేష్ మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు రైతుల సహకారంతో గతంలో కొరుకోటి 20 లక్షల టర్నోవర్ ఉన్న సహకార సంఘాన్ని ఐదున్నర కోట్ల వరకు పెంచినట్లు సహకార సంఘాన్ని నగదు నిల్వ ఉండేలా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సహకార సంఘం లోకి వర్షం నీరు రాకుండా డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, సహకార సంఘానికి శాశ్వత కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం ఖాళీ స్థలం ఇప్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు సహకార సంఘంలో షెడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు మల్లేశం సీఈవో నవీన్ జిల్లా సహకార అధికారి కరుణాకర్ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి సహకార సంఘం డైరెక్టర్లు ప్రవీణ్ రెడ్డి,గంగులు పెంటయ్య, ఆకుల రమేష్, విశ్రాంత తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి సంగాయపేట మంజీరా రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదిరోజుల పాటు వైకుంఠం ఏకాదశి దర్శనాలు



**డిసెంబర్ 30 నుంచి జనవరి 8వరకు అవకాశం**

**మొదటి మూడు రోజులు 300, శ్రీవాణి దర్శనాలు రద్దు**

**పరకామణి కేసులో కుట్రదారులను చేదించాలని తీర్మానం**

**టిటిడి బోర్డు సమావేశ వివరాలు వెల్లడించిన ఛైర్మన్**

**తిరుమల,**

శ్రీవారి భక్తులకు శుభవార్త చెబుతూ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే సంవత్సరం జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనావకాశం అందుబాటులో ఉండనుంది. టిటిడి బోర్డు సమావేశ వివరాలను ఛైర్మన్ బిఆర్ నాయుడు మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 164 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. మొదటి 3 రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.. వైకుంఠ దర్శనాల ప్రారంభయ్యే మూడు రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనం రద్దు చేయబడ్డాయని.. జనవరి 2 నుండి టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించింది.. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రూ.300 దర్శన టికెట్లు 15,000 వేల చొప్పున విడుదల చేయనున్నారు.. శ్రీవాణి దర్శనాలకు సంబంధించిన టికెట్లు 1,000 చొప్పున అందుబాటులో ఉంచుతారు.. ఈ టికెట్లు సాధారణ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతాయి. మొదటి మూడు రోజులకు ఈ-డిప్ సిస్టమ్ ద్వారా అంటే, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1వ తేదీల దర్శనాలకు అనుమతి ఇస్తారు.. ఈ-డిప్ ద్వారా టికెట్లు కేటాయింపు జరుగుతుంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేన్ అవకాశం ఉంటుంది.. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్ల కేటాయిస్తారు.. టీటీడీ వెబ్‌సైట్‌తో పాటు.. మొబైల్ యాప్, వాట్సాప్ సిస్టమ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. వైకుంఠ ద్వారా దర్శనం సందర్భంగా స్థానికులకు ప్రత్యేక కేటాయింపులు చేసింది టీటీడీ.. తిరుమల?తిరుపతి ప్రాంత భక్తులకు.. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకి 5,000 టోకెన్లు కేటాయించ నున్నారు. ఈ ఏడాది వైకుంఠ దర్శనాల సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనం, ప్రత్యేక దర్శనం ఏడు రోజులపాటు రద్దు చేయబడింది. అత్యవసరంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే దర్శనం కల్పించబడుతుంది అని టీటీడీ స్పష్టం చేసింది.. క్యూలైన్‌లో నేరుగా నిల్చుని వచ్చే భక్తులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. తిరుమలలో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కాగా, వైకుంఠ ద్వారా దర్శనానికి ప్రతీ ఏడాది భక్తులు తిరుమలకు పెద్ద సంఖ్యలు తరలివచ్చే విషయం విదితమే. ఇకపోతే పరకామణి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఎవ్వరినీ వదలరాదని బోర్డు కోరింది.తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. అలాగే అమరావతిలో వేంకటేశ్వరాలయం శంకుస్థాపనలో సిఎం పాల్గొంటారని ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు.



# మున్సిపల్ సిబ్బంది చే మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 18 అక్షర కలం ప్రతినిధి:-**



నిషా ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ - 2025 ను మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిజ్ఞ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మాదాకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్ అమ్మకం, కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని, కార్యాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ ఏం. సుమతి, రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి. రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ఏ. రాణి, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఇ. వసంత్, హెల్త్ అసిస్టెంట్ యం.ఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు విమల రాణి, పున్నం చందర్, వినయ్ శామ్యూల్, బి. ప్రదీప్ ఆయుర్వేదిక్ డాక్టర్ జి. నీరజ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టం మేనేజర్ సిస్టమ్ అసిస్టెంట్ వి. ప్రభాకర్ రెడ్డి, ఎం.ఐ.ఎస్. ఆపరేటర్ ఇ. కుమార్ తదితర మున్సిపల్ కార్యాలయ పాల్గొన్నారు.

# స్వేరోస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా అధ్యక్షుడి గా తగరం శ్రీకాంత్**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

స్వేరోస్ నెట్వర్క్ పునర్నిర్మాణం లో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో బ్యాట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ దుర్గయ్య , రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య , రాష్ట్ర కమిటీ, ఖమ్మం జిల్లా సీనియర్ స్వేరోలు, ఖమ్మం జిల్లా ఇంచార్జి కృష్ణప్రసాద్ సూచనలతో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షుడి గా తగరం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గా ఇనపనూరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎక్కిరాల చలపతి, ఉమా, కోశాధికారిగా శ్రీశైలం, అధికార ప్రతినిధి గా వెంకట్రావు, జిల్లా కార్యనిర్వాహక సభ్యులుగా స్వర్ణ, రమణయ్య, సుధా, పవిత్ర, వెంకటేష్, గామయ్య, గోపీచంద్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మాదకద్రవ్యాల నిరోదానికి కృషి... జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ .

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 18.)**

మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మంగళవారం నారాయణపేట లోని ఎస్.ఆర్ గార్డెన్ లో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైన్ ఏ కలెక్టర్ ప్రణయ్ కుమార్ సమక్షంలో అధికారులు, ఉద్యోగులు , విద్యార్థులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ఉన్నప్పుడే దూర అల్వాట్లకు దూరంగా



ఉంటామని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాలు కానీ సిగరెట్ మద్యం లాంటివి ఆఫర్ చేసిన వాటిని నిరోధించాలని అది క్రమశిక్షణ ఉంటేనే వస్తుందని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు నిద్రలేచి కాల కృత్యాలు తీర్చుకునే అలవాటు చేసుకోవాలన్నారు. నషా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. అనంతరం అధికారులు యువకులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఎంహెచ్వో జయ చంద్ర మోహన్ డి.పి.ఆర్.ఓ.రషీద్ పలు విభాగాల ఉద్యోగులు టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నేర నియంత్రణకు కార్డెన్ సెర్చ్ దోహదం....

**- మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్....**





**కొల్చారం, నవంబర్18(అక్షర కలం):-**

నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ దోహదం చేస్తుందని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. మంగళవారం ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో మెదక్ సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది రంగంపేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పోలీసు సిబ్బంది, అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన ధృవ పత్రాలు లేని వాహనాలను గ్రామపంచాయతీ వద్దకు తీసుకువచ్చి వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గ్రామస్తుల ఉద్దేశించి మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడారు. గ్రామాల్లో సురక్షితమైన భద్రతను కల్పించడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమంలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాహనాలను తనిఖీ చేయడంతో పాటు ఎలాంటి ఆధారాలు లేకుండా గ్రామంలో ఉన్న నూతన వ్యక్తుల సమాచారాన్ని సేకరించడం, గ్రామస్తులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అందుతున్న సేవలను వివరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం, సైబర్ క్రైమ్ వల్ల ప్రజలు మోసపోతున్న విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఎవరు సైబర్ క్రైమ్ బారిన పడి మోసపోకుండా చూడడం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరం జరిగినప్పుడు ఆధారాలు సేకరించడంలో నిందితులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో.తోడ్పాటునందిస్తాయన్నారుఈకార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ జార్జ్,అల్లాదుర్గం సీఐ రేణుక, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్, పాపన్నపేట సి పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ మెదక్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎస్సై మెదక్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎస్సైలు, ఎ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఖో-ఖో క్రీడా పోటీలు



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,18)**



నారాయణపేట జిల్లా స్థాయి క్రీడా పోటీలు (5 జి ఎఫ్) పాఠశాలల సమాఖ్య ఖో -ఖో -అండర్ 17 సంవత్సరాల బాలబాలికల ఖో -ఖో పోటీలు మరియు ఎండికలు ఈ రోజు జిల్లా కేంద్రములో లోని సింగారం స్ రోడ్ దగ్గర టీజీ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలుర పాఠశాల ఆవరణలో జరిగాయి. సిటిజన్స్ క్లైబ్ ఆవరణలో ముగిశాయి, జిల్లాలోని 13 మండలాల నుండి దాదాపు 280 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు రేపు నాగర్ కర్నూల్ లో జరుగు ఉమ్మడి జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొంటారని, ఈ ఖో -ఖో క్రీడా ద్వారా విద్యార్థులు స్పీడ్ మరియు ఉత్సాహం పెరుగుతుందని డి ఈ ఓ గోవిందరాజు తెలిపారు. అలాగే సీఎం రేవంతరెడ్డి గారు క్రీడాలను చాలా ముందుకు తీసులకెళ్లాడానికి అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నారనీ ఏఎంసి ఛైర్మెన్ సదశివారెడ్డి గారు తెలిపారు. సాయంత్రం బహుమతి ప్రధానోత్స కార్యక్రమంలో నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది.ఈ కార్య క్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరి %+%. శ్రీనివాసరెడ్డి,మాజీ సెక్రటరీ నర్సిములు పి.డిలు అనంతసేన, కథలప్ప,సాయినాథ్, రవికుమార్, వెంకటేష్, రామకృష్ణారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఈశ్వర్,. రవికుమార్ నర్తింపహడ్డి రాజశేఖర్, పారిజాత, రూప, రాజేశ్వరి, పరంజ్యోతి, కృష్ణవేణి, సౌమ్య అత్తర్ పాషా,గణేష్, పాల్గొన్నారు.

## మంజీరాలో నదిలో పడి యువకుడు మృతి....

**కొల్చారం, నవంబర్18(అక్షర కలం):-**

మెదక్ జిల్లా పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే దారిలో హెలిపాడ్ సమీపంలో ఆదివారం సాయంత్రం మంజీరా నదిలో గల్లంతైన యువకుడి మృతదేహాన్ని మంగళవారం ఎన్టీఆర్ ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు గుర్తించారు. హైదరాబాద్లోని కూకట్పల్లి ప్రాంతంలో నివసిస్తూ తాపీ మేస్త్రీగా పనిచేసే కోటేశ్వరరావు తన స్నేహితులతో కలిసి ఏడుపాయలకు వచ్చాడు. ఆదివారం మంజీరా నదిలో స్నానానికి వెళ్లి నీటి ప్రవాహంలో కోటేశ్వరరావు కొట్టుకుపోవడంతో అప్పటినుండి పోలీసులు జాలర్లు గాలించినప్పటికీ కోటేశ్వరరావు జాడ దొరకలేదు. కానీ మంగళవారం మంజీరా నీటి ప్రవాహం



తగ్గడంతో బండ రాళ్ల మధ్యలో మృతదేహం లభించింది. మృతుని భార్య రోహిణి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ మెదక్ రూరల్ సీఐ జార్జ్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# తిరుమలగిరి సాగర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జయవీర్ ...

**. ఐకెపి(ఇందిరా కాంతి పథం)సెంటర్ ప్రారంభోత్సవం ...**

**రైతులకు , వ్యవసాయ అధికారులకు ,మిల్లర్లకు పలు సూచనలు..**





**అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి...**

తిరుమలగిరి సాగర్ మండలంలో మంగళవారం నాడు ఎమ్మార్వో,ఎంపీడీవో, పిహెచ్సి,పోలీస్ స్టేషన్ పలు గవర్నమెంట్ ఆఫీసులకు కావలసిన స్థలాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తో నాలుగు ఎకరాల భూమిని మంజూరు చేయించి ఆ స్థలాన్ని పరిశీలించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయ వీర్.గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు మరమ్మతులు చేయించి పాఠశాల ను సందర్శించారు.మండలంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థులు స్కూలుకు సంబంధించిన ప్రహరీ గోడ వాటర్ ట్యాంక్ సమస్యలను విని వెంటనే పరిష్కారం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి , ఎమ్మార్వో అనిల్ కుమార్ ,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ , మండల విద్యాధికారి శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి



**అక్షర కలం : చిట్యాల, (నవంబర్ 18)**

సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ ను పూర్తిగా నిషేధించి డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి పద్మావతి అన్నారు. మంగళవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన నషా ముక్త్ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడకుండా భవిష్యత్తును అందంగా తీర్చుదిద్దుకోవాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి సమస్య రోజురోజుకు అధికమై యువతను పెడదోవ పట్టిస్తుందన్నారు. దేశ అభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని దాన్ని గుర్తెరిగి యువత మసులుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్య నరేష్, సిహెచ్ఓ నర్సింగ్ రావు, పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

# మాదకద్రవ్యాలు నిర్మూలనకు విద్యార్థులచే ప్రతిజ్ఞ

**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం, ( నవంబర్ 18)**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ తీసుకుంటే వచ్చే పరిణామాల పై రామన్నపేట పోలీసులు, ప్రభుత్వ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల మానసిక శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తాయని, విద్యార్థి దశలోనే మాదకద్రవ్యాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్నపేట ఎన్ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు, రామన్నపేట ఎస్సై డి నాగరాజు, వలిగొండ, అడ్డగూడూరు ఎస్సై లు యుగంధర్, వెంకట్ రెడ్డి, జూనియర్ కాలేజ్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి పురస్కారం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18:**

జల శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) 2024వ సంవత్సరానికి గాను జాతీయ స్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాల్‌లో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా తరపున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు జాతీయస్థాయిలో మొదటి 3 స్థానాలు సాధించాయి. జల్ సంచాయి - జన్ భాగిదారి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం 5 లక్షల 20 వేల 362 పనులను పూర్తి చేసి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించింది. మొదటి కేటగిరిలో మంచిర్యాల జిల్లా అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది. కేంద్ర జలశక్తి శాఖ జాతీయ 6వ జల పురస్కారాలలో సంయుక్త విజేతలు సహా 46 విజేతలను ప్రకటించింది. ఈ పురస్కారాలను అత్యుత్తమ రాష్ట్రం, అత్యుత్తమ జిల్లా, అత్యుత్తమ గ్రామ పంచాయతీ, అత్యుత్తమ పట్టణ స్థానిక సంస్థ, అత్యుత్తమ పాఠశాల, కళాశాల, అత్యుత్తమ పరిశ్రమ, అత్యుత్తమ జల వినియోగదారు సంఘం, అత్యుత్తమ సంస్థ, పాఠశాల, కళాశాల కాకుండా) అత్యుత్తమ పౌర సంఘంతో పాటు జల రంగంలో అత్యుత్తమ వ్యక్తి అనే కేటగిరీలు ఉన్నాయి. ప్రతి పురస్కార విజేతకూ ప్రశంసపత్రం, ట్రోఫీతో



పాటు కొన్ని కేటగిరీల్లో నగదు బహుమతులను అందజేశారు. జాతీయ సంపదగా పరిగణిస్తూ నీటి వనరుల్ని అభివృద్ధి చేయడం, సంరక్షించడంతో పాటు సమర్థంగా నిర్వహించడానికి అవసరమైన విధాన ప్రణాళికను సిద్ధం చేసి, ఆయా కార్యక్రమాలను అమలు పరిచే బాధ్యతను జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక కేంద్ర శాఖను ఏర్పాటు చేసి అప్పగించారు. నీటి నిర్వహణ, జల సంరక్షణల విషయంలో జాతీయ స్థాయిలో చైతన్యాన్ని పెంపొందింపచేయడానికి ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో జల శక్తి శాఖ ఒక విస్తృత ఉద్యమాన్ని కొనసాగిస్తుంది. ఈ దృష్టి కోణానికి అనుగుణంగా, ప్రజల్లో నీటి ప్రాధాన్యం గురించి అవగాహనను పెంచడానికీ, నీటిని ఉపయోగించుకోవడంలో అత్యుత్తమ పద్ధతులను అనుసరించేలా వారిని ప్రోత్సహించడానికి జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) జాతీయ జల పురస్కారాలను ఇవ్వడాన్ని 2018లో మొదలుపెట్టింది. 2వ, 3వ, 4వ, 5వ జాతీయ జల పురస్కారాలను వరుసగా 2019, 2020, 2022, 2023 సంవత్సరాలలో అందించారు. హెూం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఏ)కు చెందిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో 2024 అక్టోబరు 23న 2024 సంవత్సర 6వ జాతీయ జల పురస్కారాల (ఎన్‌డబ్ల్యూఏ) ప్రక్రియను ప్రారంభించగా, 751 దరఖాస్తులు వచ్చాయి. న్యాయ నిర్ణేతల సంఘం దరఖాస్తుల పరిశీలన, మూల్యాంకనం పూర్తి చేశారు. ఎంపిక చేసిన దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలనను కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)తో కలిసి కేంద్ర భూగర్భ జల మండలి (సీజీడబ్ల్యూబీ) పూర్తి చేసింది. ఈ క్షేత్ర స్థాయి నివేదికలను ఆధారం చేసుకొని, సంయుక్త విజేతలు సహా మొత్తం 46 విజేతలను 2024 సంవత్సరానికి గాను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్, జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి, జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) కార్యదర్శి విఎల్ కాంతా రావు, తాగునీరు, పారిశుధ్య విభాగం కార్యదర్శి అశోక్ కెకె మీనా, జల శక్తి శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు , ఫోక్స్ చట్టం ,శిశు విక్రయాల పై అవగాహన సదస్సు....



**అక్షర కలం నాగార్జునసాగర్...**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో మంగళవారం నాడు ప్రభుత్వ కళాశాల మరియు హైస్కూల్లో భేటీ బచావో , భేటీ పడావో , నషా ముక్తి భారత్ అభియాన్ , డ్రగ్స్ ఫ్రీ ఇండియా , బాల్య వివాహాలు , ఫోక్సో చట్టం తగిన విషయాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆడపిల్లలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి , హెల్ప్ లైన్ నెంబర్ 1098 ,100 , 181 పిల్లలందరూ ఈ నెంబర్లు గుర్తించుకోవాలని , శిశు విక్రయాలు అక్రమ దత్తత గురించి వివరించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకయ్యమ్మ , గౌస్య , శశికళ , కళాశాల పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు సుదర్శనమ్మ , శారదా దేవి ,ఉమాదేవి ,రాజేశ్వరి , ప్రియాంక , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు అన్నదాతలకు ఆదాయ వనరు... జి.సత్యనారాయణ



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 18.)**

నారాయణపేట జిల్లాలో ప్రధాన పంటలుగా వరి, పత్తి, మిర్చి సాగవుతున్నాయని, ఈ పంటలతో వచ్చే ఆదాయం కంటే మెరుగైన సుదీర్ఘకాలం ఆర్థిక లాభాలు అన్నదాతలకు పొందాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు చేసే దిశగా చర్యలు చేపట్టిందని ఆయిల్ పేడ్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి.సత్యనారాయణ అన్నారు. మంగళవారం మరికల్ మండలం కన్మనూరు గ్రామంలో రైతు వేదిక దగ్గర రైతులతో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జనరల్ గా వేసే వరి, పత్తి, మిర్చి, జొన్న పంటలతో వచ్చే ఆదాయం కంటే మెరుగైన సుదీర్ఘకాలం ఆర్థిక లాభాలు అన్నదాతలకు పొందాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు చేసే దిశగా చర్యలు చేపట్టిందని వీటిపై అవగాహన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా అన్ని పంటలు దెబ్బతిన్నాయని, ఈ తరుణంలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేసిన రైతులకు ఎటువంటి నష్టాలు జరగకపోవడం గమనర్హం అని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 6752 ఎకరాలలో సాగవుతుందన్నారు. 2020-21 సంవత్సరంలో 53 మంది రైతులు 302 ఎకరాలలో, 2021-22
283 మంది రైతులు 1275.18 ఎకరాలలో, 2022-23
749 మంది రైతులు 2922.59 ఎకరాలలో, 2023-24
376 మంది రైతులు 1408.58 ఎకరాలలో, 2024-25
189 మంది రైతులు 639.66 ఎకరాలలో, 2025-26
58 మంది రైతులు 204.05 ఎకరాలలో సాగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ వెంకటేష్, ఫీల్డ్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గోనె సంచులు సప్లై చేయాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 18.)**



వరికొనుగోలు కేంద్రాలనుండి రైతులకు ఘని (గోనె సంచులు)బ్యాగ్ లు సప్లై చేయాలని సిపియం బృందం అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపియం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామారెడ్డి ప్రభుత్వం రైతులకు గోనెసంచులు ఇవ్వక పోవడం వలన రైతులకు ట్రాక్టర్ లలో పోసుకొని దాన్యం తీసుకరావడం అనేది రైతులకు మించిన భారంగా మారుతుందని వంద బస్తాలు పండించిన రైతు ఒక్క ట్రాక్టర్ తో ఐదు సార్లు కొనుగోలు కేంద్రానికి తిరగాల్సి వస్తుందని రైతుకు అదనంగా ట్రాక్టర్ కిరాయి భరించాల్సి వస్తుందని అన్నారు, మరియు కొనుగోలు కేంద్రం దగ్గర పదిగాపులు కాయాల్సి వస్తుందని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు గోనె సంచులు నేరుగా ఇచ్చినందున రైతుకు చాలా ఊరటగా ఉండేదన్నారు.ఈ ప్రభుత్వం పునరాలోచించి రైతాంగానికి సంచులు సప్లై చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేసారు.అనంతరం కలెక్టర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తామని హామీనిచ్చారు.కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ , అంజిలయ్య,అశోక్,కాశప్ప, నరహరి పాల్గొన్నారు..

## క్రీడలతో, శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం,.

- పల్లె గడ్డ ప్రీమియర్ లీగ్ క్రికెట్ గవర్నమెంట్ ప్రారంభం.
- ప్రారంభించిన, ఎస్సై రాము, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి.

(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్ 18,)

మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామ శివారులో మంగళవారం నాడు పల్లె గడ్డ ప్రీమియర్ లిగ్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఎస్సై రాము మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ యువకమండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి,మరికల్ ఎస్సై రాము, మరికల్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, మరికల్ గ్రామ నాయకులు ఎల్. రాములు, రామకృష్ణారెడ్డి, టైసన్-రాఘవేంద్ర, ఇబ్రహీంపట్నం జనార్ధన్, రఘు, గోవర్ధన్, చెన్నయ్య, పల్లె గడ్డ గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు ఆలయాలను ప్రభుత్వంలో విలీనం చేయాలి..అలవాల రాజా మాదిగ

**అక్షర కలం/భద్రాచలం**



కార్తీక మాసం సందర్భంగా నర్సాపురం గ్రామం లోని చిన్న అరుణాచలం గుడికి వచ్చిన మహిళా భక్తులకు అగ్ని ప్రమాదం జరిగి గాయాలు కావడం బాధాకరం అని ఈ మధ్యకాలంలో చాలామంది భక్తుల నుంచి భారీగా విరాళాలు సేకరించి ప్రైవేటు ఆలయాలను నడుపుతూ నిబంధనలు పాటించడం లేదని సామాజిక ఉద్యమ నేత అలవాల రాజా మాదిగ అన్నారు. దేవుడిపై ఉన్న భక్తితో ఆలయాలకు భక్తులు వెళుతుంటే ప్రైవేటు ఆలయాల వారు భక్తుల నుండి దోపిడీ చేస్తున్నారని,ప్రైవేట్ ఆలయాలకు భక్తులు అధికంగా రావాలని రకరకాల ప్రయత్నాలు చేస్తూ రాబట్టుకుంటున్నారని అన్నారు ప్రైవేటు ఆలయాల వారు కోట్లను గడిస్తున్నారని,దేవాదాయ శాఖ ప్రైవేటు ఆలయాలన్నిటిని దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అన్ని నిబంధనలు పాటించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తుందని అన్నారు. దుమ్ముగూడెం మండలం లోని నర్సాపురం గుడిలో జరిగిన ప్రమాదం బాధాకరం అని, మరే భక్తునికి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయనడిమాండ్ చేశారు.

## కాంగ్రెస్,బిఆర్ఎస్, తోడు దొంగలు.. కొండా చరణ్

**అక్షర కలం/ భద్రాచలం**



చర్ల మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ సెక్టార్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండలం పై బిఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి గాని కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి గాని ఎటువంటి ప్రేమ చిత్తశుద్ధి లేదని విమర్శించారు కాంగ్రెస్ పార్టీకి టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఆ పార్టీల నాయకత్వంకు ఆ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వాలకు ఎన్ని సార్లు అధికారం ఇచ్చినా చర్ల మండలంలో నెలకొన్న సమస్యలను ఏమాత్రం పరిష్కరించలేదని అన్నారు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఇప్పటివరకు నిర్మాణం కాలేదని, వద్దపేట, ఫైర్ స్టేషన్, కోరేగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం, వరదబాదితతులకు ఐదు సెంట్ల ఇంటిస్థలం పంపకాలు ఇప్పటివరకు జరగలేదని, ఈతవాగు బ్రిడ్జి సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాలేదని, ఏళ్ల తరబడి పరిపాల చేసినప్పటికీ ఈ రెండు పార్టీలు ఏ సమస్య పరిష్కారం చేయకుండా కల్లబొల్లి కబుర్లు చెబుతూ చర్ల మండల ప్రజలను మోసంజేస్తూ,కాలంగడుపుతున్నారని మండిపడ్డారు ఈ రెండు పార్టీల కుటిల రాజకీయాలను కుట్రలను అర్థం చేసుకోవాలని తెలియజేశారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను చిత్తు చిత్తు గా ఓడించాలని నిరంతరం సర్వ సమానత్వం కోసం బహుజన జాతుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న చర్ల మండలంలోని నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని తద్వారా మండల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, సెక్టార్ నాయకులు యస్ కే జహీరుదీన్ భాషా, అన్నపూర్ణ, నర్సయ్య, త్రిమూర్తులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుల చలో హైదరాబాద్ గోడపత్రిక ఆవిష్కరణ

**చిట్యాల : (నవంబర్ 18) అక్షర కలం**



కల్లు గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న హైదరాబాదులో తలపెట్టనున్న సదస్సు కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగ సైదులు కోరారు. మంగళవారం రోజున నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో చలో హైదరాబాద్ సదస్సుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, పల్లె లక్ష్మణ్ గౌడ్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా నుండి గీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మిద్దెల రామలింగయ్య గౌడ్, బొడిగె బక్క శెట్టి, ఉయ్యాల చంద్రయ్య, అధ్యక్షులు మారగోని యాదయ్య, గోపగోని అచ్చాలు, కోయగూర యాదయ్య, నమ్ముల కృష్ణయ్య, గోపగోని శెట్టి, పాలెం జంగయ్య, చెదురుపల్లి శీను, తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్ల కేంద్రమును ప్రారంభించిన ఎస్ టి ఓ. టి సుభద్ర




**అక్షర కలం/ భద్రాచలం**

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు రెండువేల ఇరవై ఆరో వ సంవత్సరం కు సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్లు రెండు వేల ఇరవై ఐదు నవంబరు నుండి రెండు వేల ఇరవై ఆరు ఫిబ్రవరి వరకు తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఇవ్వవలసి ఉన్నది. మన భద్రాచలం ఎస్ టి ఓ పరిధిలోని వారు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లు ఆన్లైన్ ద్వారా ఇచ్చుటకు గాను మన కార్యాలయంలో ఈ శిబిరాన్ని ప్రారంభించాము . మనం నవంబర్ నుండే ఫిబ్రవరి వరకు ప్రతి సంవత్సరం లైఫ్ సర్టిఫికెట్లు ఇస్తున్నప్పటికీ ఇంకను లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వవలసిన సమయం గడిచినను ఇవ్వని వారి సంఖ్య అధికంగా ఉండి వారి పెన్షన్లు ఆఖరి నెలలో తీసుకునే పరిస్థితి లేదు. కావున మనం రెండు వేల ఇరవై ఐదు నవంబర్ నుండి ఇచ్చినట్లయితే కాలయాపన లేకుండా పెన్షన్లను తీసుకోగలుగుతాము. కావున లైఫ్ సర్టిఫికెట్లు ఆన్లైన్ ద్వారా చేయించుకునే మన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు అందరూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో కేంద్రాన్ని పెట్టాము కావున ఈ కేంద్రానికి వచ్చు నప్పుడు ఆధార కార్డు, పి. పి.ఓ. ఐ డి నెంబర్. మన పెన్షన్ బ్యాంకు నుండి పడినట్లుగా మెసేజి వచ్చే మన ఫోను( సెల్ ఫోన్) కేంద్రమునకు వచ్చు నప్పుడు తప్పనిసరిగా తీసుకురావలసిందిగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి,ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు చంద్ర.సుబ్బయ్య చౌదరి, ఎస్. రాజబాబు, టి. శివప్రసాద్, మాదిరెడ్డి. రామ్మోహనరావు, బి. రాజు, దుర్గాప్రసాద్,నాళం. సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18:**

పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం దేశ ప్రధానికి మోడీ బహిరంగ లేఖ రాశారు. జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన సమావేశంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ కోసం పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని కోరారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 130 సార్లు రాజ్యాంగ సవరణలు చేశారని అన్నారు. ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103ను ఐదు రోజుల్లో సవరణ చేసి 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం 40 సంవత్సరాలుగా బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలు, చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు చేస్తున్న బీసీలకు ప్రజాస్వామ్య వాటా ఇవ్వకపోవడం బాధాకరం తెలిపారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను గుర్తించి 42 శాతం రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి, బిజెపి బీసీల పక్షాన నిలబడాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు గుమ్మల శ్రీనివాస్, గజెల్లి వెంకటయ్య, అందే సంతోష్ బాబు,ఏదునూరి రమేష్, మంచర్ల సదానందం, చంద్రమౌళి, అంకం సతీష్, శాఖ పురం భీమాసేన్, పెద్దపెల్లి సూరయ్య, నియాజ్, దొమ్మటి అర్జున్, జి సంతోష్, కరే లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



# నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రజల సహకారం అత్యంత ముఖ్యం, ప్రతి ఒక్కరు పోరాటం చేయాలి:ఎస్పీ డాక్టర్ వినీత్

- అన్ని పోలీస్ స్టేషన్లలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ.





(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 18.)

మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అమ్మకం వంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న "నషా ముక్త్ భారత్" కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ప్రస్తుత సమాజాన్ని, యువత ను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని ప్రతి ఒక్కరు బాధ్యత గా పోరాటం చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పరిధిలోనీ అన్ని పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు, యువత కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచార అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పోలీస్టేషన్లలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి మృతికి సిపిఎం సంతాపం





అక్షరకలం - నల్గొండ టౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ ఎం కమిటీ సభ్యులు కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి మంగళవారం ఉదయం 10.30గంటలకు అనారోగ్యంతో చౌటుప్పల్ లో మరణించారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నారు. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని చౌటుప్పల్ ప్రాంతం లో ఉద్యమాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషించారు. చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా, ఎంపీటీసీగా పని చేశారు. ఆయన పార్టీలో అనేక పదవులు చేపట్టారని చెప్పారు. పార్టీలో మునుగోడు నియోజకవర్గ డివిజన్ కార్యదర్శిగా, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. ఆయన మరణంనకు సిపిఐఎం నల్గొండ జిల్లా కమిటీ సంతాపం, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన అంత్యక్రియలు చౌటుప్పల్లో నవంబర్ 19 బుధవారం నాడు ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.

## బిసి గురుకుల పాఠశాలను పరిశీలించిన బీజాపూర్ సైనిక్ స్కూల్ పాఠశాల ప్రతినిధులు బృందం...

అక్షర కలం నాగార్జునసాగర్...



నాగార్జునసాగర్ మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలను మంగళవారం నాడు సైనిక్ స్కూల్ కు సంబంధించిన ప్రతినిధుల బృందం పరిశీలన చేయడం జరిగింది. ఎం జె పి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సొంతభవనాలు కలిగి ఉన్న 21 పాఠశాలలను సైనిక పాఠశాలలుగా మార్చాలన్న ఆలోచనతో గురుకుల విద్యాలయ సంస్థ సెక్రెటరీ సైదులు , ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు ఈ ఏడాది జులైలో సైనిక స్కూల్ అథారిటీకి దరఖాస్తు చేయడమైనది .ఈ నేపథ్యంలో సైనిక్ స్కూల్ కు సంబంధించిన ప్రతినిధుల బృందం పాఠశాలను సందర్శించి దరఖాస్తులో పొందుపరిచిన అంశాలను తనిఖీ చేశారు. ఈ బృందంలో కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ కు చెందిన సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి పృథ్వీరాజ్, కేంద్రీయ విద్యాలయం నల్లగొండ ప్రిన్సిపల్ శ్రీనివాసులు సమర్పించిన పత్రాలను తనిఖీ నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న సమయంలో జతపరిచిన అన్ని అంశాలకు సంబంధించిన పత్రాల పట్లసంతృప్తిని వ్యక్తం చేశారు పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం జె పి బి సి గురుకుల ఆర్.సి.ఓ.స్వప్న , ప్రిన్సిపల్ రవికుమార్ తదితరులు ఉన్నారు..

# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు..

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

### 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు

### రెబ్బవరం, వైరా గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సిపిఎస్ కేంద్ర ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మున్సిపాలిటీ లోని గుట్టబడి ప్రాథమిక పాఠశాల, రెబ్బవరంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను గమనించారు. రెండు, మూడు, నాలుగు, ఐదవ తరగతి గదులలో విద్యార్థులతో ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలా వున్నాయి అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను



గుర్తిస్తున్నారా అని విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. కోడిగుడ్డు ఇస్తున్నారా.. కూరలు రుచిగా ఉంటున్నాయా.. అని ఆరా తీశారు.అనంతరం రెబ్బవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవి తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఏలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు.ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లల చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఇవో దీక్షారైనా, విద్యా శాఖ సిఎంఓ ప్రవీణ్, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్ లు, టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నశా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాలు



అక్షర కలం సూర్యాపేట



జిల్లా కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీ లో జిల్లాస్థాయిలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి , జిల్లా అబ్కారి అధికారి లక్ష్మా నాయక్ , డిప్యూటి డియం%డ%హెచ్ వో చంద్ర శేఖర్ హాజరై విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి దిశగా కృషి చేయాలని, మత్తు పదార్థాలు తెలియకుండానే విద్యార్థుల జీవితంలోకి చాక్లెట్ల రూపంలో అనేక రూపాలలో వస్తున్నాయని వాటి నుంచి చాలా అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల అనారోగ్య సమస్యలతో పాటు కుటుంబంలో సమస్యలు చివరికి జీవితమే లేకుండా పోతుందని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె .నరసింహ రావు గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల మీద ఎంతో నమ్మకంతో తాము పడ్డ కష్టాలు తమ పిల్లలు పడకూడదని ఇంత కష్టం ఉన్నా సరే విద్యార్థులను చదువుకోడానికి పంపిస్తున్నారని కావున వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు మరియు మత్తు పదార్థాల వల్ల యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటుందని కావున వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అబ్కారి అధికారి లక్ష్మా నాయక్ గారు హాజరై విద్యార్థులకు పోలీస్ శాఖ , అబ్కారి శాఖ ద్వారా డ్రగ్స్ యొక్క రకాలు వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలు యువత ఏ విధంగా డ్రగ్స్ వల్ల తమ జీవితాలను కోల్పోతున్నదని కొన్ని కేసుల ద్వారా వివరించడం జరిగింది. జిల్లా అధికారుల చేతుల మీదుగా నశాముక్త భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవానికి సంబంధించిన పోస్టర్స్ రిలీజ్ చేయడం జరిగింది. మరియు విద్యార్థులకు నశా ముక్త భారత్ అభియాన్ టీ షర్ట్స్ క్యాప్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజు ,సిడిపివో కిరణ్మయి , వినోద్ కుమార్ ,సూపర్ వైజర్స్ , మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కళాశాల ఉపాధ్యాయులు దాదాపు 350 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బదిలి వర్కర్ ఉద్యోగులకు జనరల్ అసిస్టెంట్ పదోన్నతి



మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 18 అక్షర కలం ప్రతినిధి:-

మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో పనిచేస్తున్న 04 మంది బదిలి వర్కర్ ఉద్యోగులకు జనరల్ అసిస్టెంట్ పదోన్నతి ఆఫీస్ ఆర్డర్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మంగళవారం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇకముందు కూడా ఇదే ఒరవడితో నిబద్ధతో పని చేసి సంస్థ నిర్దేశించిన లక్ష్యాల్లో ప్రతి ఒక్కరు భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి. లలిత్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎస్కే ఏజెంట్ ఎం.డి ఖాదిర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఏ.ఐ.టీ.యూ.సీ జి.ఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ గీతిక, పాల్గొన్నారు.

## నవంబర్ 29, 30 తేదీలలో సిఐటియు జిల్లా మహాసభలు

అక్షరకలం నల్గొండ టౌన్

కార్మికుల ఉద్యోగాల పోరాటాల సారధి సీఐటీయూ నల్గొండ జిల్లా 13వ మహాసభలు పోరాటాల పురిటి గడ్డ నల్గొండ పట్టణంలో నవంబర్ 29 30 తేదీలలో జరుగుతున్న సందర్భంగా 29న కార్మిక ప్రదర్శన జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పద్మనగర్ మార్కండేయ గుడి దగ్గర జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970లో సిఐటియు ఏర్పడినప్పటి నుండి దేశంలో కార్మిక వర్గ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసింది సిఐటియు అని అన్నారు కార్మికుల హక్కులే కాకుండా రైతాంగం వ్యవసాయ కార్మికులు సామాజిక సంఘాల పోరాటాలకు సిఐటియు అండగా నిలుస్తుందని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు పవర్లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు పవర్లూమ్ కార్మిక హక్కుల రక్షణ కోసం పనిచేస్తున్న సిఐటియు జిల్లా మహాసభల సందర్భంగా నవంబర్ 29న నల్గొండ పట్టణంలో నిర్వహించు కార్మిక ప్రదర్శనలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్షుడు గంజి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, పట్టణ నాయకులు గంజి రాజేష్, యూనియన్ సీనియర్ నాయకులు పెండెం రాములు, కార్యదర్శి సురపల్లి భద్రయ్య, ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం, పవర్ లూమ్ మహిళా కార్మిక విభాగం అధ్యక్షురాలు మూడ చంద్రకళ, కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, కోశాధికారి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో నాకు ప్రోత్సాహం కార్యక్రమం



అక్షరకలం - నల్గొండ టౌన్

58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం గ్రంథాలయం నాకు ప్రోత్సాహం అనే కార్యక్రమాన్ని గ్రంథాలయ పాఠకులతో కార్యదర్శి బి. బాలమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకులు మాట్లాడుతూ గ్రంథాలయములో మాకు కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉంచుతూ మేము ఉద్యోగాలు సాధించుటకు అధ్యక్షులు, కార్యదర్శి, సిబ్బంది అన్ని విదాల సహకారమందిస్తున్నారని తెలిపారు. ఉదయం 11.00 గంటలకు హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించటం జరిగింది. మధ్యాహ్నం 12.00 గంటలకు జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేసి పదవివిరమణ చేసిన ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యం.ఎ.హఫీజాఖాన్ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యోగుల సేవలు మరువలేనివని పదవివిరమణ చేసినా ఉద్యోగులు గ్రంథాలయాలకు వచ్చి తమ సేవలను అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో యూసుఫా?న్, హెడ్మాస్టర్, బాలుర ఉన్నతపాఠశాల, యస్. వేణుగోపాలాచార్య, శ్రవణ్ కుమార్, యం.ఎ.బాసిత్ఖాన్, వి. నాగేశ్వరరావు, ఆర్.వెంకట్రెడ్డి, సి.హెచ్.యల్.యన్.రెడ్డి, కేశవులు, పాల్గొన్నారు.

# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

## కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి

### సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం

### డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు

### పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.

**డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు**



మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది.

**ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం**

సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ**

కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు. 300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.

**యువతకు ఉపాదిజిల్లాకు అభివృద్ధి**

వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య%–%పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# దానావాయిగూడెం డంపింగ్ యార్డ్ చెత్త సమస్య పరిష్కారం చేయాలి...

### దుర్వాసన, అనారోగ్య సమస్యలతో ఆ ప్రాంతం ప్రజలు తీవ్ర ఇబ్బందులు – సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్



**అక్షర కలం/ దానవాయిగూడెం**

ఖమ్మం నగరంలోని ఐదు లక్షల మంది నుంచి చెత్త సేకరించి పంపిస్తున్న దానావాయిగూడెం డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరిష్కారం చూడాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దానావాయిగూడెం డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ నగరం మధ్యలో డంపింగ్ యార్డ్ వుండటం వల్ల రాపర్తి నగర్, బిసి కాలనీ, రమణగుట్ట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఏరియా అంతా దుర్వాసన వస్తుంది అని, ప్రధానంగా చెత్త కాలపెట్టినప్పుడు ఆ పొగ ఫలితంగా అనారోగ్యం సమస్యలు వస్తున్నాయి అని ఆరోపించారు. జీర్ణకోశం మరియు తీవ్రంగా దగ్గు తో ఆ ప్రాంతం ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని ఆరోపించారు. గత మంత్రి డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుండి మార్పు చేస్తామని చెప్పారు అని, ఇప్పుడు కొత్తగా వచ్చిన మంత్రి కూడా డంపింగ్ యార్డ్ స్థలం మార్పు చేస్తామని కేవలం హామీలు మాత్రమే ఇస్తున్నారు అని ఆరోపించారు. ఈ సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు, మంత్రులు భాధ్యత తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. మరోవైపు చెత్త ను శుద్ధిచేసే బయోమైనింగ్ ప్రక్రియ ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో డంపింగ్ యార్డ్ చెత్త సమస్యకు పరిష్కారం చేయకపోతే బైపాస్ రోడ్ దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ జబ్బర్, ఎస్ కె మీరా సాహిబ్, ఎస్.కె నాగులు మీరా, భుక్యా శ్రీనువాసురావు, బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, గాలి వెంకట్రాది, ఎస్.కె ఇమామ్, రవీంద్ర, సిహెచ్ భద్రం , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వివరాలను సకాలంలో ట్యాబ్ లో నమోదు చేయాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**అక్షర కలం సూర్యాపేట**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే ఐ కే పి,పి ఏ సి ఎస్, మెప్మా, ఎఫ్ పి ఓ లకు చెందిన అధికారులు, సిబ్బంది తో ఆయన సమావేశం నిర్వహించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించిన వెంటనే బిల్లులను పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కార్యాలయం లో సమర్పిస్తే వేగవంతంగా రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశమునకుజిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, డి సి ఓ ప్రవీణ్ కుమార్,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది హాజరైనారు.

# మాదకద్రవ్య నిర్మూలనకై నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ....

**అక్షర కలం నాగార్జునసాగర్: ౧**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ,పాఠశాల ,కళాశాలలో మాదకద్రవ్య నిర్మూలన కొరకు నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఏ దేశానికైనా యువశక్తి మరియు సమాజం , దేశ అభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని , అందువల్ల గరిష్ట సంఖ్యలో యువత మాదకద్రవ్య ను నిర్మూలించాలని , సమాజం , కుటుంబం ,స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా మాదకద్రవ్య రహిత భారతదేశాన్ని ఉండే విధంగా పాటుపడాలని , మన ఊరిని , జిల్లా , రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడానికి దృఢమైన నిర్ణయం తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చింత వేణు మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు , మహిళా సంఘాల ఆర్పీలు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధ సన్నద్ధతతో మెరుగైన ఫలితాలు....

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయడం వల్ల ఒత్తిడి దూరం

### రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పదవతరగతి విద్యార్థులకు పరీక్షల సంసిద్ధత పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్


**అక్షర కలం/ వైరా:**

పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. వైరా మండలం రెబ్బవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఎలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయవలసిన కార్యచరణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించే వీరులు సైతం చిన్న, చిన్న లక్ష్యాలను పెట్టుకుంటూ, వాటిని సాధించడం ద్వారా తుది లక్ష్యం చేరుకుంటారని, అదే విధంగా 10వ తరగతి విద్యార్థులు ఉన్న సమయం ప్రణాళిక ప్రకారం వినియోగించుకుంటే పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. పరీక్షల పట్ల ఎటువంటి ఒత్తిడి అవసరం లేదని, ప్రతి రోజు కొంత సమయం వాకింగ్, జాగింగ్ వంటి ఫిజికల్ యాక్టివిటీ చేయాలని అన్నారు. నిద్రాహారాలు మానేసి చదువు కోవాల్సిన అవసరం లేదని, ప్రతిరోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు బాగా నిద్ర పోవాలని, విద్యార్థులు మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, బయట జంక్ ఫుడ్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని కలెక్టర్ సూచించారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. పెద్ద క్రీడాకారులు క్రీడా పోటీ రోజు మాత్రమే కాకుండా ముందు రోజులలో ఎలా ప్రాక్టీస్ చేస్తారో, విద్యార్థులు కూడా మెయిన్ పరీక్షలకు ముందు వీలైనంత మేరకు ప్రాక్టీస్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఏదో ఒక సబ్జెక్టు నుండి 4 నుంచి 5 పాఠ్యాంశాలకు సంబంధించిన పరీక్ష రాయాలని కలెక్టర్ సూచించారు. మనం ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉన్నామో గమనించి, ఆ సబ్జెక్టులో మెరుగైన మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో ప్రణాళిక బద్ధంగా ప్రిపేర్ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీవో దీక్షా రైనా, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు , ఫోక్స చట్టం ,శిశు విగ్రహాలు పై అవగాహన సదస్సు....

**అక్షర కలం నాగార్జునసాగర్...**



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో మంగళవారం నాడు ప్రభుత్వ కళాశాల మరియు హైస్కూల్లో భేటీ బచావో , భేటీ పడావో , నషా ముక్తి భారత్ అభియాన్ , డ్రగ్స్ ఫ్రీ ఇండియా , బాల్య వివాహాలు , ఫోక్సో చట్టం తగిన విషయాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆడపిల్లలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి , హెల్ప్ లైన్ నెంబర్ 1098 ,100 , 181 పిల్లలందరూ ఈ నెంబర్లు గుర్తించుకోవాలని , శిశు విక్రయాలు అక్రమ దత్తత గురించి వివరించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకయ్యమ్మ , గౌస్య , శశికళ , కళాశాల పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు సుదర్శనమ్మ , శారదా దేవి ,ఉమాదేవి ,రాజేశ్వరి , ప్రియాంక , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో, శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం,.

**– పల్లె గడ్డ ప్రీమియర్ లీగ్ క్రికెట్ గవర్నమెంట్ ప్రారంభం.**

**– ప్రారంభించిన, ఎస్సై రాము, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి.**



**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్ 18,)**



మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామ శివారులో మంగళవారం నాడు పల్లె గడ్డ ప్రీమియర్ లిగ్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఎస్సై రాము మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి క్రీడాకారులకు టీ షర్ట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మరికల్ యువకమండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి,మరికల్ ఎస్సై రాము, మరికల్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, మరికల్ గ్రామ నాయకులు ఎల్. రాములు, రామకృష్ణారెడ్డి, టైసన్–రాఘవేంద్ర, ఇబ్రహీంపట్నం జనార్ధన్, రఘు, గోవర్ధన్, చెన్నయ్య, పల్లె గడ్డ గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నెమ్మదిగా వాహనాలు నడిపి, రోడ్డు ప్రమాదాలను నివారించండి. దామరగిద్ద ఎస్సై రాజు

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 18.)**

నారాయణ పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచనల మేరకు దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వాహనాలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, ఇతర రవాణా వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని దామరగిద్ద పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ...దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత, ప్రజల ప్రాణ రక్షణ కోసం అన్ని భారీ వాహనాలను మెల్లగా, జాగ్రత్తగా నడపడం అత్యంత అవసరం అని డ్రైవర్లకు సూచించారు. గ్రామాలు, కాలనీలు, స్కూల్ జోన్ ప్రాంతాల్లో వేగం తగ్గించి నిబంధనలు పాటించాలని, వేగం కారణంగా జరిగే ప్రమాదాలను అరికట్టడానికి అందరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. డ్రైవర్లకు ఇచ్చిన ముఖ్య సూచనలు:రోడ్లపైన, గ్రామాల వద్ద, ప్రజలు రద్దీగా ఉన్న ప్రాంతాలలో వాహనాల వేగం తప్పనిసరిగా తగ్గించాలిరాత్రి సమయంలో హై బీమ్ వాడకాన్ని తగ్గించాలి మాదకద్రవ్యాలు, మద్యం సేవించి వాహనాలు నడపరాదురోడ్లపై ప్రమాదాలను గమనించిన వెంటనే 100/112/108 కి సమాచారం ఇవ్వాలివాహనాలకు అవసరమైన డాక్యుమెంట్లు, పర్మిట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలి అని తెలిపారు. దామరగిద్ద పోలీసులు ప్రజల ప్రాణాలు రక్షించేందుకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజల భద్రత కోసం ఈ అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



# ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్ కు నిధులు విడుదల చేసి, బ్రాహ్మణ కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలి

అఖిల బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లా వేణుగోపాలరావు



**అక్షర కలం నల్లగొండ**

మంగళవారం సూర్యాపేట జిల్లా బ్రాహ్మణ భవన్ లో గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమం కోసం ఐక్యంగా ఉండి పనిచేయాలని అన్నారు. పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఆర్థిక సహాయం, ఉపకార వేతనాలు పెంచడం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం సంఘం ద్వారా చేయాలనే అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, గాయత్రి సేవా సంస్థ వ్యవస్థాపకుడు గర్నపూడి శ్రీరామ శర్మ లు మాట్లాడుతూ బ్రాహ్మణ యువతలో ఐక్యత ఆత్మవిశ్వాసాన్ని పెంచే కార్యక్రమాలు చిన్న వ్యాపారాలు స్వయం ఉపాధి రుణాలు పేద పూజారులకు అర్చకులకు ఆర్థిక సాయం వృత్తిపరమైన భద్రత కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ పేద పాఠశాలలు సాంస్కృత అధ్యాయనం ప్రోత్సహించడం వాటికి మౌలిక వసతులు కల్పించడం బ్రాహ్మణ సాంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ఆధ్యాత్మిక కేంద్రాల ఏర్పాటు చేయడానికి అందరం కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చకిలం అనిత, రజిని, మణికుంట్ల రాజేశ్వర శర్మ, రుద్రవీణ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు







## జీవితం బాగుండాలంటే కష్టపడి చదవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

యువత మత్తుపదార్థాల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గౌతమి జూనియర్ కళాశాలలో పోలీస్, జిల్లా సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాదకద్రవ్యాల దుర్వినియోగం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మత్తు మందులు, ఆల్కహాల్ వంటి చెడు వ్యాసనాలకు యువత బానిసలు కావద్దని, ఇవి స్లో పాయిజన్ లాంటివని, ఒకసారి అలవాటైతే వదులుకోవడం కష్టమని, దీనివల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. నిషేధిత పదార్థాలను తీసుకోవడం తప్పు అని, జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని, చదువు వదిలేసి మత్తుమందులకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమశిక్షణతో, ఓపికగా చదువుకోవాలని, మంచి పౌరులుగా ఎదగాలని, చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు. అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, భారత దేశంలో ఎక్కువగా మానవ వనరులు ఉన్నాయని, యువత చెడుగా అలవాటులకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు మాట్లాడారు. జిల్లా ఉపవైద్యా ఆరోగ్యశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..జిల్లా ఎస్పీ

నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ...

**అక్షర కలం నల్లగొండ**

నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా యస్పి శరత్





చంద్ర పవార్ ఐపీయస్ గారి సూచనల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో మత్తు రహిత సమాజ నిర్మాణం కొరకు అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వినియోగంపై వల్ల జరిగే నష్టాలు, పరిణామాలు,వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టపరమైన చర్యలపై పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులతో మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశిలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మత్తుపదార్థాల వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, యువతలో మత్తు నిరోధక సంకల్పాన్ని పెంపొందించేందుకు ఇది ఒక మహత్తర యజ్ఞం అని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరపున అనేక అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్ లు, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమాజంలో మత్తు రహిత వాతావరణం నెలకొల్పడంలో ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సురకైన,పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

# జైళ్ల శాఖ డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా ను మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం పోలీస్ కమిషనర్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాకు చేరుకున్న జైళ్ల శాఖ డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా గారిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# పొగమంచులో వాహన ప్రయాణం ప్రమాదకరం : పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



దట్టమైన పొగమంచు సమయాల్లో వాహన ప్రయాణం ప్రమాదకరమని,అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు నివారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పొగమంచు కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని స్వల్ప నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని,పొగమంచు కారణంగా రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనదారులు పాదచారులను గమనించే సామర్థ్యం గణనీయంగా తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వాహనాలను వేగంగా నడపకూడదని, ముందుగా వాహన పరిస్థితిని తనిఖీ చేసుకోవాలని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, అనుకోకుండా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు వంటి ప్రమాదకర చర్యలు పూర్తిగా నివారించాలని సూచించారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి

**అక్షరకలం - నల్గొండ టౌన్**





నల్లగొండ పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల నందు సైబర్ క్రైమ్ డి.ఎస్.పి లక్ష్మీనారాయణ, నల్లగొండ వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి తో కలిసి సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డియస్పి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల సైబర్ మోసాల గురించి వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు ఏపీకే ఫైల్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కాములు, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లు,ఓటీపీ యూపీఐ సంబంధిత మోసాలు, ఆన్‌లైన్ సోషల్ ఇంజినీరింగ్ ట్రాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అలాగే సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం, మోసాలు ఎదురైనప్పుడు ఎక్కడ ఎలా నివేదించాలి, వ్యక్తిగత సమాచారం రక్షణ వంటి అంశాలపై కూడా విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులకు ఎలాంటి అనుమానాస్పద లింకులు, యాప్స్, మెసేజ్‌లను ఓపెన్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, యస్.ఐ గోపాల్ రావు,సైబర్ క్రైమ్ యస్.ఐ విష్ణు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భీమా ప్రతి ఒక్కరి జీవితానికి భీమానిస్తుంది.. అడిషనల్ ఎస్పీ రమేష్





**అక్షరకలం - నల్గొండ టౌన్**

హెూంగార్డ్ సిబ్బంది ఆరోగ్య, ప్రమాద బీమా దృష్ట్యా ఏదైన అనారోగ్య సమస్య ఏర్పడితే విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో ప్రమాదం జరిగేతే వారి కుటుంబానికి ఆర్థిక బీమా, ఆరోగ్య బీమాకు సంబందించి జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపీయస్ సూచలన మేరకు హెచ్.డి.ఎఫ్.డి, యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యయంలో అడిషనల్ యస్పి సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డ్ సిబ్బందికి య, ప్రమాద బీమా సౌకర్యల పైన అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి యాక్సిస్ బ్యాంకులలో ఖాతా కలిగిన సిబ్బంది ప్రతి సంవత్సరానికి 11650 రూపాయలు ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లిస్తే కుటుంబంలోని నలుగురు భార్య, ఇద్దరు పిల్లలకు 33 లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే హెచ్డిఎఫ్సి,యాక్సస్ బ్యాంకులలో శాలరీ అకౌంట్ కలిగి ఉండి ప్రతి నెల డెబిట్ కార్డు వినియోగిస్తే అనుకోని సంఘటనలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకి 30 లక్షల వరకు ఆర్థిక భీమా వర్తిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ యస్పి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్య బీమా అనేది ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పైన దృష్టి సరించాలని ఏదైనా అనుకోని ఆరోగ్య సమస్యవస్తే ఇలాంటి బీమాలు ఎంతో దోహదపడుతాయన్ని కుటుంబ సభ్యులకు ధీమా కలిగి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డియస్పి శ్రీనివాసులు, హెూం గార్డ్ ఆర్.ఐ శ్రీను, హెచ్డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇన్సూరెన్స్ అధికారులు, హెూం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాక్షి భజరంగ్ కు బెంగళూరు లో సీమ ఫోటో జర్నలిస్ట్ అవార్డుకు ఎంపిక

**అక్షర కలం నల్లగొండ**



సౌత్ ఇండియా మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 6న బెంగళూరు ఎయిర్పోర్ట్ రోడ్డు లోని మాల్ ఆఫ్ ఆసియా లో నిర్వహించే సీమా ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డు 2025కు నల్లగొండ జిల్లా సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ ఎంపికైనట్లు సీమ జనరల్ సెక్రెటరీ ఎన్. కె. స్వామి తెలిపారు. మీడియా రంగంలో విశేష కృషి చేసి అనేక అవార్డులు సాధించినందుకుగాను ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు కేరళ పుదుచ్చేరి మంత్రులు, ఉన్నతాధికారులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955